

# కేసీఆర్

## ద హిస్టరీ అండ్ ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ

కేసీఆర్ టీవీ9 ఇంటర్వ్యూ.. పూర్తి పాఠం (23-04-2024)

# దేవుళ్లపై ఒట్లు, కేసీఆర్‌పై తిట్లు.. ఇదేనా పరిపాలన అంటే..? : కేసీఆర్

**కేసీఆర్ తెలంగాణ సాధకుడు.. కేసీఆర్ ఈజ్ హిస్టరీ ఆఫ్ తెలంగాణ. నోబడీ కెన్ వైప్ ఇట్. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తరా? ఇది సాధ్యమేనా? కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణను తీసేయాల్సిందే!**

★★★

మరికొద్ది గంటల్లో సుదీర్ఘ ఎన్నికల ప్రచారయాత్ర ప్రారంభం కానుండగా.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజలముందుకు వచ్చారు. రాష్ట్రంలో ఏం జరుగుతున్నదో, దాని వెనుక ఏం దాగున్నదో కుండబద్ధలు కొట్టారు. 14ఏండ్ల తర్వాత టీవీ9 స్టూడియోకి వచ్చిన కేసీఆర్.. లైవ్ డిబేట్‌లో అనేక అంశాలపై చెలరేగిపోయారు. ధాటిగా, ఘాటుగా, దీటుగా ప్రతిస్పందించారు. సవివరంగా, సాధికారికంగా సమాధానమిచ్చారు. ఇటీవలి పలు పరిణామాలపై తొలిసారిగా కేసీఆర్ స్పందించారు. ప్రభుత్వ ఆరోపణల్లోని డొల్లతనాన్ని బయటపెట్టారు. జనంలో మెదులుతున్న ప్రశ్నలకు జవాబిచ్చారు. ఇది నాలుగుగంటల పొలిటికల్ మారథాన్ డిబేట్. తెలుగు ఎలక్ట్రానిక్ మీడియాలో ఇంత సుదీర్ఘంగా టీవీ లైవ్‌లో మాట్లాడిన రాజకీయ నేత కేసీఆర్ ఒక్కరే. ఓ యాగంలా చేపట్టిన తెలంగాణ పునర్నిర్మాణం.. కాంగ్రెస్ చేతిలో ఎలా ఆగం అయ్యిందో కేసీఆర్ కండ్లకు కట్టారు. రెండు పిల్లర్లు కుంగితే.. మహా కాళేశ్వరానికి మరక అంటబోదని సుదీర్ఘంగా విశ్లేషించారు. కేసీఆర్ మీద కక్షతో కాంగ్రెస్ ఎలా వికృత రాజకీయ క్రీడకు దిగుతున్నదో ససాక్ష్యంగా ఆయన బయటపెట్టారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విఫల యత్నాలను చిల్లర రాజకీయ వికృత క్రీడగా కేసీఆర్ కొట్టిపారేశారు. కాకా, బాకా మీడియా సాగిస్తున్న విషప్రచారాన్ని ఎండగట్టారు. లోక్‌సభ ఎన్నికల్లో 8 నుంచి 12 సీట్లు గెలవబోతున్నామని కేసీఆర్ ధీమా వ్యక్తంచేశారు. వివిధ అంశాలపై కేసీఆర్ ఏమన్నారో ఆయన మాటల్లోనే..

**ప్రశ్న: మీరు ఉద్యమం చూశారు. తెలంగాణ తీసుకొచ్చారు, రాష్ట్రం వచ్చిన తర్వాత 'బంగారు తెలంగాణ' నినాదంతో అభివృద్ధి దిశగా అడుగులు వేయించడానికి మీ వంతు ప్రయత్నం చేశారు. ఇప్పుడు ప్రతిపక్షంలో ప్రజాగళం వినిపించే ప్రయత్నం చేస్తున్నారు. మూడు దశలు చూసిన మీకు ఇప్పుడు నడుస్తున్న తెలంగాణ ఎలా అనిపిస్తున్నది?**

***జవాబు:*** ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అడ్డగోలు హామీలతో ప్రజలు టెంప్ట్ అవడంతో వాళ్లకు మాకంటే 1.8 శాతం ఎక్కువ ఓట్లు వేయడం ద్వారా అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత ప్రజలు గాయపడ్డారు. రైతాంగం విలవిలలాడుతున్నది. ఏ కోణంలోనూ పరిస్థితులు సరిగా లేవు. ఇప్పుడు రాష్ట్రంలో 'దేవుళ్ల మీద ఒట్లు.. కేసీఆర్ మీద తిట్లు' మాత్రమే నడుస్తున్నది. ముఖ్యమంత్రి, ఇతరులు వాళ్లు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేక విలవిల్లాడుతున్నారు. కాంగ్రెస్ సభలు అట్టర్ ఫ్లాప్ అవుతుంటే, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి, భంగపాటు తప్పదని ఫ్రస్ట్రేషన్‌తో ఇలా చేస్తున్నారు. సోషల్ మీడియా కూడా తన వికృత రూపాన్ని చూపిస్తున్నది. మీడియాలో ఉన్న ఒక సెక్షన్ వికృత రూపం, విశృంఖలత్వం, విచ్చలవిడితనాన్ని సమాజం చూస్తున్నది. 18 రోజుల్లోనే రూ. 700 కోట్ల బీర్లు తాగేశారని ఇటీవల వార్తలు వచ్చాయి. ఈ బాకా, కాకా చానళ్లు, కొన్ని విషం చిమ్మే పత్రికలు నేను అధికారంలో ఉన్నప్పుడు మద్యం అమ్మకాలు పెరిగితే ప్రజలను తాగుబోతులు చేస్తున్నరని అన్నరు. ఇప్పుడు బీర్ల అమ్మకాలు పెరిగితే ఎండతాపం వల్ల ప్రజలు తాగుతున్నరు అని సమర్థించే ప్రయత్నం చేస్తున్నరు.

**ప్రశ్న: మీపై పాత కోపంతో కాంగ్రెస్ ఇలా చేస్తున్నదంటారా?**

***జవాబు:*** గతంలో విలీనం చేస్తామని చెప్పిన మాట వాస్తవం. నేను చెప్పిన మాట వారు వినని మాట వాస్తవం. తెలంగాణ ఏర్పాటుకు జూన్ 2ను అపాయింటెడ్ డే పెట్టారు. అయితే రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత ఉమ్మ డి రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించడంపై నేను అభ్యంతరం చెప్పాను. ఇది తలాతోక లేని వ్యవహారం అని చెప్పినా వాళ్లు వినలేదు. తదనంతరం నేను విలీనం చేయడానికి ఒప్పుకోలేదు.

**ప్రశ్న: తెలంగాణ ఉద్యమం మీద కావొచ్చు, మీపై ఆంధ్ర పాలకులు, పెట్టుబడిదారులు కావొచ్చు, ఇప్పటికంటే ఎక్కువ దాడి జరిగింది. అప్పుడు తట్టుకొని నిలబడ్డారు. ఇప్పుడు తట్టుకోలేని పరిస్థితి కనిపిస్తున్నదా?**

**జవాబు:** మీకు అలా అనిపిస్తుంది. కానీ నేను అసలు లెక్క చేయడం లేదు. కేసీఆర్ ఒక వ్యక్తి కాదు. ఒక ఇన్‌స్టిట్యూషన్. శూన్యంలో నుంచి సునామీ సృష్టించా. దిక్కుతోచని పరిస్థితిలో మన బతుకులు ఇక ఇంతేనా అన్నట్టు ఉన్న తెలంగాణ ప్రజల కోసం స్వయంగా ఒక పార్టీని స్థాపించి, ఆ పార్టీని ఒక మహా సుడిగాలిగా, మహోధృతమైన ఉద్యమ రూపంలో నడిపి, అనుకున్న లక్ష్యాన్ని సాధించా. తదనంతరం పదేండ్లు కులం, మతం, జాతి, వివక్ష లేకుండా పాలించా. రాజకీయ నాయకులు కొన్ని విషయాలను ప్రజల్లోకి ప్రబలంగా తీసుకుపోవాలనుకున్నప్పుడు కొంత ఉద్వేగంతో, వ్యంగ్యంతో మాట్లాడుతారు. అలా ఆ రోజుల్లో సమైక్య వాదులు నామీద చేసే దాడికి ప్రతిగా కొంత వ్యంగ్యం కూడా కలిపి మాట్లాడేవాడిని. చాలామంది నేను ఆంధ్రాప్రాంత వ్యక్తులకు వ్యతిరేకం అని అనుకునే పరిస్థితి వచ్చింది. తెలంగాణ వచ్చిన తర్వాత దివంగత పొత్తూరు వెంకటేశ్వర్‌రావు ఓ సందర్భంలో మాట్లాడుతూ 'ఉద్యమకారులు పాలకులుగా విజయవంతం కాలేదు. రాజ్యం నడపలేదు. బ్రిటన్‌లో విన్‌స్టల్ చర్చిల్ కూడా వార్‌టైం బెస్ట్ పీఎంగా ఉండేవారు. ప్రభుత్వం నడపలేక విఫలమై ఓడిపోయారు. మీరు కూడా అలాగే అయిపోతరని అనుకున్నం. కానీ మీ ప్రవర్తన, పద్ధతి చాలా భిన్నంగా ఉన్నది' అని నాతో చెప్పారు. పదేండ్లలో ఇతర రాష్ట్రాలకు చెందిన ఏ ఒక్క వ్యక్తి కూడా ఇసుమంతైనా బాధపడలేదు.

ఆ పరిస్థితి రానీయలేదు. ఎందుకంటే, తెలంగాణ మీద తెలంగాణ ప్రజలకు అధికారం కావాలి. తెలంగాణ వనరుల మీద, తెలంగాణ ఉద్యోగాల మీద, తెలంగాణ నదుల మీద, హక్కుల మీద, మా రాజ్యం మాకు ఉండాలని కోరుకున్నం. అది వచ్చేసింది. శంషాబాద్‌లో ఇప్పుడు రోజూ 500 విమానాలు రాకపోకలు జరుగుతాయి. వందల రైళ్లు వస్తుంటయి. అందులో నుంచి తెలంగాణవాళ్లే దిగాలంటే ఎలా? దానికి రాజ్యాంగం కూడా ఒప్పుకోదు.

ఒక రాష్ట్రం ఏర్పడిన తర్వాత దానిని ఎలా ముందుకు తీసుకుపోవాలని ఆలోచించాలే తప్ప వికృతమైన వ్యతిరేక భావన, అసహజమైన వ్యతిరేక భావన పెట్టి, మనుషుల మధ్య గోడలు కట్టడం కరెక్ట్ కాదు. తెలివైన పని కాదు. అందుకోసం చాలా సంయమనంతో, చాలా బాధ్యతతో, కొన్ని సందర్భాల్లో కొన్ని విమర్శలు వచ్చినా, వాళ్లకు కూడా సర్దిచెప్పి, రాష్ట్రాన్ని పదేండ్లు అద్భుతంగా ఒక చిన్న మత కల్లోలం లేకుండా అద్భుతమైన లా అండ్ ఆర్డర్‌తో చాలా గొప్పగా తీసుకుపోయినం. ప్రభుత్వం అంటే అట్లా నడవాలి. తిడుతూ కాదు. మూడుకోట్ల మందిలో ఓట్లలో కోటిమందికిపైగా మాకు ఓట్లేశారు. అంటే ప్రజలు మమ్మల్ని తిరస్కరించలేదు. అనుకోకుండా జరిగిన సంఘటనలో ఏదో గ్యాప్‌లో మీకు అధికారం వచ్చింది. ఆ అధికారం కూడా ఎందుకు ఇచ్చారో అర్థం చేసుకోకుండా శ్వేతపత్రాల నుంచి మొదలుపెట్టి ఐదు నెలల కాలాన్ని వృథా చేశారు. ప్రజలను గాలికి వదిలేసి, వాళ్ల ఖర్మానికి వదిలేసి, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, ఒకటే రొడ్డ కొట్టుడు. దీంతో జనం విసుగెత్తిపోతున్నరు.

**ప్రశ్న: గతంలో జరిగిన తప్పలు చెప్పకుండా భవిష్యత్తు నిర్మాణం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఎలా చెప్తున్నరు?**

**జవాబు:** తప్పులు జరిగితే కదా. తప్పులు అంటే ఊదరగొట్టుడా? ప్రచారమా? మీడియాలో లాబీ చేసేవాళ్ల ద్వారా పిచ్చిరాతలు రాయించడమా? తప్పు అంటే ఎంక్వైరీ జరగాలి, రుజువు కావాలి.

**ప్రశ్న: కేసీఆర్‌ను తిట్టడం వెనుక ఏదైనా రాజకీయ ఎజెండా ఉన్నదా? దీని వెనుక పీసీసీ అధ్యక్షుడో, ముఖ్యమంత్రో ఉన్నారని అనుకుంటున్నారా?**

**జవాబు:** కేసీఆర్ ఈజ్ హిస్టరీ ఆఫ్ తెలంగాణ. నో బడీ కెన్ వైప్ ఇట్. కేసీఆర్‌ను తగ్గిద్దామని చాలామంది, చాలా ప్రయత్నాలు చేసి, భంగపడి విఫలమయ్యారు. నేను పెరగాల్సిన ఎత్తు పెరిగాను. నన్ను తగ్గించడం అంటూ ఉండదు. ఇది కాంగ్రెస్, బీజేపీ ఆడుతున్న ఒక రాజకీయ వికృత క్రీడ దీని వెనుక ముఖ్యమంత్రి, ఆయనను ఎన్నుకున్న ముఠా ఉన్నది.

**ప్రశ్న: కాంగ్రెస్ నేతల లక్ష్యం ఏమిటని అనుకుంటున్నారు?**

**జవాబు:** వాళ్లు అజ్ఞాన, అహంకారపూరిత పద్ధతిలో వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చెరిపేస్తాం అని శాసనసభలో సీఎం మాట్లాడారు. ఇది సాధ్యమేనా? అసలు ఆ ఆలోచనే ఎంత వికృతమైనది. కాంగ్రెస్ పదేండ్లు అధికారానికి దూరంగా ఉంది కదా. కనుమరుగయ్యిందా? ఎవరైనా వాళ్ల సమయం కోసం ఎదురు చూస్తరు. ప్రజల ఆలోచన సరళిలో మార్పు వచ్చినప్పుడు కచ్చితంగా వారి టైం వస్తది. అంతేగానీ కృత్రిమంగా, వికృతంగా చేసే ఆలోచనలు, ఇలాంటి ప్రయత్నాలు బెడిసికొడుతాయి. చరిత్రలో సక్సెస్ కాలేదు. కావు.

**ప్రశ్న: కాంగ్రెస్ నేతల లక్ష్యం ఏమిటని అనుకుంటున్నారు?**

**జవాబు:** వాళ్లు అజ్ఞాన, అహంకారపూరిత పద్ధతిలో వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చెరిపేస్తాం అని శాసనసభలో సీఎం మాట్లాడారు. ఇది సాధ్యమేనా? అసలు ఆ ఆలోచనే ఎంత వికృతమైనది. కాంగ్రెస్ పదేండ్లు అధికారానికి దూరంగా ఉంది కదా. కనుమరుగయ్యిందా? ఎవరైనా వాళ్ల సమయం కోసం ఎదురు చూస్తరు. ప్రజల ఆలోచన సరళిలో మార్పు వచ్చినప్పుడు కచ్చితంగా వారి టైం వస్తది. అంతేగానీ కృత్రిమంగా, వికృతంగా చేసే ఆలోచనలు, ఇలాంటి ప్రయత్నాలు బెడిసికొడుతాయి. చరిత్రలో సక్సెస్ కాలేదు. కావు.

**ప్రశ్న: తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాలతో జరిగింది. పదేండ్లలో ఈ నినాదాలను సాధించామని అనుకుంటున్నారా?**

**జవాబు:** కాంగ్రెస్ వాళ్లు మాపై మొదట చేసిన ఆరోపణ అప్పులు. లంకెబిందెలు ఉన్నయనుకున్నం అంటూ ఏదేదో చెప్పా రు. ప్రపంచంలో ధనిక దేశం అమెరికా. అత్యధిక అప్పులు ఉన్న దేశం కూడా అమెరికానే. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు 27 ట్రిలియన్ డాలర్లు, చైనా 18 ట్రిలియన్ డాలర్లు, జర్మనీ, జపాన్, భారత్ 4 ట్రిలియన్ డాలర్లతో ఉన్నాయి. దేశంలో జీఎస్డీపీతో పోల్చితే రాష్ట్రం 24వ స్థానంలో ఉన్నది. అంటే మనకన్నా 23 రాష్ట్రాలు ఎక్కువగా అప్పులు ఉన్నాయి. ఒక వ్యక్తికి కొంత ఆదాయం వస్తే దానికి తగ్గట్టుగా భవిష్యత్తును ప్లాన్ చేసుకుంటారు.ప్రభుత్వంలో మాత్రం రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల ఆకాంక్షలు తీర్చే అవసరాల కోసం ముందుగా ప్లాన్ ముందుగా తయారవుతుంది. ప్లాన్‌కు తగ్గట్టుగా నిధుల కూర్పు జరుగుతుంది.

**ప్రశ్న: ఎఫ్ఆర్‌బీఎంకు మించి అప్పులు చేశారని, 25 శాతానికి పరిమితి ఉండగా 27 శాతానికిపైగా అప్పులు చేశారని ఆరోపిస్తున్నారు. దీనికి మీరేమంటారు?**

**జవాబు:** అది పచ్చి అబద్ధం. బోగస్ శ్వేతపత్రం. వీళ్లకి చరిత్ర, భూగోళం తెలియదు. అంత అజ్ఞానులు. పరిమితికి లోబడే అప్పులు చేశాం. లెక్కలు ఎవరైనా చూసుకోవచ్చు. నేను పదేండ్లు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తిగా చెప్తున్న. ప్రతిపక్ష పార్టీలను దెబ్బగొట్టాలనే ఉద్దేశంతో నరేంద్రమోదీ ఎన్నికలకు మూడేండ్ల ముందు రాష్ట్రాల అప్పులపై పూర్తిగా పరిమితి విధించారు. లేకుంటే మన రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.16 లక్షల కోట్లకు చేరేది. ప్రస్తుతం రూ.14 లక్షల కోట్ల దగ్గర ఉన్నది. వివిధ ఫండింగ్ ఏజెన్సీల నుంచి రావాల్సిన వాటిని కూడా రాకుండా చేశారు. మార్చి 31 నుంచి మళ్లీ మార్చి 31వరకు ప్రభుత్వ జమాఖర్చులపై పూర్తిగా కాగ్ ఆడిట్ చేస్తుంది. ఆ లెక్కలు చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా సభ ముందు ఉంచుతారు. దానిపై కూడా గాలిమాటలు మాట్లాడితే ఎలా?

**ప్రశ్న: మిమ్మల్ని, మీ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికే ఈ శ్వేతపత్రం పెట్టారంటారా?**

**జవాబు:** ఇది ఒక వికృతక్రీడ.

**ప్రశ్న: అప్పులను క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్‌గా కాకుండా దుబారా చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తున్నది.**

**జవాబు:** దేశంలో అత్యధిక క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్ చేసిన రాష్ట్రం తెలంగాణ అని కేంద్ర ప్రభుత్వం, ఆర్బీఐ ప్రతి సంవత్సరం పదిసార్లు చొప్పున చెప్పాయి. కాబట్టి ఇదొక అర్థం లేని, పస లేని, బట్టకాల్చి మీద వేసే తుగ్లక్ చర్య అని అర్థం అవుతున్నది.

తాగునీటి సమస్యను అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకొని మహాఅద్భుతమైన మిషన్ భగీరథ పథకాన్ని రూపొందించినట్టు మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారు. మంగళవారం టీవీ9 ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. గతంలో టీడీపీ, కాంగ్రెస్ 58 ప్రభుత్వాలు పాలించిన 58 ఏండ్లలో 17,500 ఓహెచ్ఎస్ఆర్‌లు నిర్మిస్తే పదేండ్ల తమ ప్రభుత్వంలో 18 వేల ట్యాంకులను నిర్మించినట్టు చెప్పారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి ఐదేండ్ల తరువాత నల్లగొండ జిల్లాలో కొత్తగా ఫ్లోరైడ్ కేసులు నమోదు కాలేదని, నల్లగొండ ఫ్రీ ఫ్లోరైడ్ జిల్లా అని కేంద్ర ప్రభుత్వమే స్వయంగా పార్లమెంట్‌లో ప్రకటించిందని గుర్తుచేశారు

**ప్రశ్న. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కరెంటు కష్టాలు వచ్చాయి. మీరు వెళ్తూ వెళ్తూ ఏమైనా చేసి వెళ్లారా.. కరెంటు కష్టాలకు కారణం ఏమిటి?**

***జవాబు:*** కరెంటుపై కూడా వాళ్లు వెకిలి ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చేనాటికి కరెంటు షార్టేజ్ 2,700 మెగావాట్లు. ఆంధ్రా, తెలంగాణ ప్రాంతంలో విద్యుత్ వినియోగం ఆధారంగా ఆనాటి విద్యుత్ ఉత్పత్తిలో పదేండ్లపాటు 53.89 శాతం తెలంగాణకు, 46.11శాతం ఏపీకి కరెంటు ఇవ్వాలని రాష్ట్ర పునర్విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ చట్టాన్ని రాజ్యాంగం సాక్షిగా ఏపీ ఉల్లంఘించింది. ఏపీ చట్టాన్ని ఉల్లంఘించగా, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏడు మండలాలను ఏపీకి ఇవ్వడమే కాకుండా 400 మెగావాట్ల సీలేరు పవర్‌ప్లాంట్‌ను కూడా ఏపీకి ఇచ్చారు. దీనిపై మేము పోరాటంచేస్తే కేంద్రం పట్టించుకోలేదు. ఏపీలో అధికారంలో ఉన్న పార్టీ కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటంతో మా వాదనను ఆనాడు పట్టించుకోలేదు. తెలంగాణకు న్యాయంగా రావాల్సిన విద్యుత్ కూడా ఇవ్వలే. ఉమ్మడి రాష్ట్రంలో చివరి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణ అంధకారమవుతుందని చెప్పారు. ఇది కూడా ఓ చాలెంజ్ మాకు. రాష్ట్రంగా మేము నిలదిక్కుకోవాలి.

**ప్రశ్న. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కరెంటు కష్టాలు వచ్చాయి. మీరు వెళ్తూ వెళ్తూ ఏమైనా చేసి వెళ్లారా.. కరెంటు కష్టాలకు కారణం ఏమిటి?**

***జవాబు:*** కరెంటుపై కూడా వాళ్లు వెకిలి ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చేనాటికి కరెంటు షార్టేజ్ 2,700 మెగావాట్లు. ఆంధ్రా, తెలంగాణ ప్రాంతంలో విద్యుత్ వినియోగం ఆధారంగా ఆనాటి విద్యుత్ ఉత్పత్తిలో పదేండ్లపాటు 53.89 శాతం తెలంగాణకు, 46.11శాతం ఏపీకి కరెంటు ఇవ్వాలని రాష్ట్ర పునర్విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ చట్టాన్ని రాజ్యాంగం సాక్షిగా ఏపీ ఉల్లంఘించింది.

ఏపీ చట్టాన్ని ఉల్లంఘించగా, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏడు మండలాలను ఏపీకి ఇవ్వడమే కాకుండా 400 మెగావాట్ల సీలేరు పవర్‌ప్లాంట్‌ను కూడా ఏపీకి ఇచ్చారు. దీనిపై మేము పోరాటంచేస్తే కేంద్రం పట్టించుకోలేదు. ఏపీలో అధికారంలో ఉన్న పార్టీ కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటంతో మా వాదనను ఆనాడు పట్టించుకోలేదు. తెలంగాణకు న్యాయంగా రావాల్సిన విద్యుత్ కూడా ఇవ్వలే. ఉమ్మడి రాష్ట్రంలో చివరి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి తెలంగాణ అంధకారమవుతుందని చెప్పారు. ఇది కూడా ఓ చాలెంజ్ మాకు. రాష్ట్రంగా మేము నిలదిక్కుకోవాలి.

ఏపీలో అధికారంలో ఉన్న పార్టీ ఎమ్మెల్యేలు కూడా కొందరు తెలంగాణలో గెలిచారు. ఇయ్యాల రాష్ట్రానికి ఉన్న ముఖ్యమంత్రి కూడా ఆ పార్టీలోని వాడే. కరెంటు ఇవ్వాలంటూ అతను అసెంబ్లీలో గోల.. నానా హంగామా. దీంతో కరెంటు కొనక తప్పని పరిస్థితి. ఈ రాష్ట్రం నేషనల్ గ్రిడ్‌లో లేనందున ఎక్కడినుంచంటే అక్కడినుంచి కొనే అవకాశం లేదు. మనం సదరన్ గ్రిడ్‌లో ఉన్నాం. సదరన్ గ్రిడ్ నుంచి కొనాలంటే ఇక్కడ కరెంటు లేదు. దీంతో తెలంగాణను నేషనల్ గ్రిడ్‌లోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టాం. వార్ధా-డిచ్‌పల్లి, అంగుల్-పలాస, వరంగల్-వరూర లైన్లను కలిపితేనే నేషనల్ గ్రిడ్‌లోకి వచ్చే అవకాశం ఉంది. తెలంగాణను విఫల రాష్ట్రంగా చూపించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మల్ల రెండు రాష్ట్రాలను కలిపేస్తాం..బెర్లిన్ గోడలను బద్దలు కొట్టి ఐక్యం కాలేదా.. అనే వాదనలు వినిపించాయి. వీళ్లని నల్లిపై చేయాలంటే మనం నిలదొక్కుకోవాలి అనే సంకల్పంతో, పరిశ్రమలను ఆకర్షించాల.. రియల్ ఎస్టేట్‌ను పెంచాల అనే ఉద్దేశంతో మేము ప్రయత్నం చేశాం. ఇండియాలో ఛత్తీస్‌గఢ్, ఒడిశాలలోనే కరెంటు లభ్యత ఉంది. అయినప్పటికీ కరెంటు ఉన్నా ఇవ్వలేని గందరగోళ పరిస్థితి ఉండేది. డిస్ట్రిబ్యూషన్ సిస్టం కూడాసరిగా లేదు. దీనికి రూ. 12000కోట్లు అవసరమవుతుందని ఇంజినీర్లు చెబితే వెంటనే చేయమని చెప్పాను. మేము జూన్‌లో అధికారంలోకి వస్తే సెప్టెంబర్ చివరి వరకు వ్యవసాయరంగం మినహా అందరికీ 24 గంటల కరెంటు ఇచ్చాం. అంతా ఎంతో ఆశ్చర్యపోయారు.

***ప్రశ్న: ప్రతిదీ ఆడిట్ ప్రకారమే జరిగిందని మీరు అంటున్నారు. మరి యాదాద్రి పవర్ ప్లాంట్‌లో దాదాపు రూ.10,000 కోట్లు అవినీతి జరిగిందని వాళ్లు ఆరోపిస్తున్నారు. మాజీ జస్టిస్ నర్సింహారెడ్డితో ఒక కమిటీ కూడా వేశారు?***

**జవాబు:** రూ.13కు విద్యుత్ కొన్నామనేది దారుణమైన ఆరోపణ. వాస్తవంగా విద్యుత్ కొనుగోలు చేసింది రూ.3.90కి మాత్రమే. విద్యుత్ కొనుగోలు రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి పీపీఏ చేసుకొని కొనుగోలు చేయడం, రెండోది.. షేర్ మార్కెట్ తరహాలో ఓపెన్ మార్కెట్‌లో కొనడం. పీక్ లోడ్ వచ్చినప్పుడు తాత్కాలికంగా ఓపెన్ మార్కెట్‌లో కొనుగోలు చేస్తారు. ఇది రోజురోజుకూ రేటు మారుతూ ఉంటుంది. కేరళలో కాయంకూరంలోని ఎన్‌టీపీసీ ప్లాంటు నుంచి కొనుగోలు చేయాలని తానే స్వయంగా వాళ్లతో మాట్లాడితే రూ.17 చొప్పున ఇస్తామన్నారు. తక్కువకు ఇచ్చేందుకు వాళ్లు ఒప్పుకోకుంటే మేము వారివద్ద తీసుకోలేదు. కొన్ని సందర్భాల్లో మూడు-నాలుగు-ఐదు రోజులకోసం రూ.15-20కి కూడా కొంటారు. దీనికి రెగ్యులేటరీ కమిషన్ అడ్డంరాదు. పరిశ్రమల కోసం, పంటలను కాపాడుకోవడం కోసం తాత్కాలిక పద్ధతిలో ఇలా ఓపెన్ మార్కెట్‌లో కొనాల్సి వస్తుంది. ఈ ప్రభుత్వం కూడా అధికరేట్లకు కొనుగోలు చేస్తున్నది. రూ. 13 కన్నా ఎక్కువ ధరకు కూడా కొన్నారు. మరి ఈ ప్రభుత్వం ఎందుకు కొంటున్నది. దీనికి ఏమి సమాధానం చెబుతారు?

***ప్రశ్న: భవిష్యత్తును కూడా దృష్టిలో ఉంచుకొని కరెంటు కష్టాలు రాకుండా అన్నీ చేశాము అంటున్నారు. మరి మీరు దిగిపోయిన నాలుగు నెలల్లో ఎందుకు కరెంటు షార్టేజ్ వచ్చింది?***

**జవాబు:**: మేం వచ్చిన్నాడు 7,700 మెగావాట్ల కరెంటు ఉండేది. మేము దిగిపోయేనాటికి ఉత్పత్తి చేసింది 19,100పైగా మెగావాట్లు. మొన్న ఎన్టీపీసీ అందుబాటులోకి రావడంతో 20,000 మెగావాట్లు దాటింది. కేసీఆర్ పక్కకు పోగానే కటక బంద్‌చేసినట్టు కరెంటు ఎందుకు పోయింది, మంచినీళ్లు ఎందుకు రావడంలేదు, ఎందుకు సాగునీళ్ల ఇబ్బంది వచ్చింది అని మేము కూడా అడుగుతున్నాం.

అందుకే నేను అంటున్న.. వీళ్లు ఉన్న వసతులు, వనరులను వాడుకోలేని దద్దమ్మలు, అవివేకులు, తెలివి తక్కువవాళ్లు. తొమ్మిదేండ్లు నిరాటంకంగా వచ్చిన కరెంటు ఎందుకు పోయింది. ఇది అసమర్థత, అవగాహన లేమి. నేను ఐఏఎస్‌లను తీసి మొత్తం టెక్నోక్రాట్స్‌ను పెట్టాను. నేడు మళ్లీ టెక్నోక్రాట్స్‌ను తీసేసి ఐఏఎస్‌లను పెట్టారు. మా పదేండ్లలో మేము పెట్టిన ఖర్చు రూ.14.5 లక్షల కోట్లు. తెలంగాణ అద్భుతమైన ప్రగతి సాధించింది. యుఎన్‌వోసహా అనేక సంస్థలనుంచి ప్రశంసలు వచ్చాయి.

***ప్రశ్న: విద్యుత్ ఒప్పందాలపై కాంగ్రెస్ ప్రభుత్వం జ్యుడీషియల్ కమిటీ వేసి విచారణ చేస్తా అంటున్నది. విచారణకు సిద్ధమేనా?***

**జవాబు:** అసెంబ్లీలో మా ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కేటీఆర్ ఇప్పటికే స్పష్టంగా చెప్పారు. సొల్లు పురాణం చెప్పుడు కాదు.. విచారణ చేయించండి. మీ దొల్ల ఆరోపణను మేము నిరూపిస్తాం. మేము సిద్ధంగా ఉన్నాం. ప్రజాకోర్టులో దోషులుగా నిలబెడతాం.

***ప్రశ్న: 24 గంటలు కరెంట్ ఇచ్చామని మీరు, ఇవ్వలేదని వాళ్లు అంటున్నారు?***

**జవాబు:** మాటలు మాట్లాడడం వేరు. విద్యుత్‌పై నేను చెప్పే మాటలు ప్రజల అనుభవంలోనే ఉన్నాయి కదా. కేసీఆర్ ఉన్నప్పుడు పరిశ్రమలకు, ఐటీ రంగానికి, గృహాలకు, వ్యవసాయానికి ఎలా వచ్చిందనేది ప్రజలందరికీ తెలుసు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలే నిర్ణేతలు. అందుకే నేను ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా... కేసీఆర్ ఉన్నప్పుడు కరెంట్ నిరంతరంగా వచ్చిందా లేదా, ఇప్పుడు ఇబ్బందులు కలుగుతున్నాయా లేదా. కరెంట్‌పై నేను చెప్పే మాటలు నిజమైతే పార్లమెంట్ ఎన్నికల్లో మా వాళ్లను గెలిపించండి లేదా మావాళ్లను ఓడించండి.

***ప్రశ్న: రూ. 81 వేల కోట్లు విద్యుత్ సంస్థలు అప్పుచేస్తే.. మీ హయాంలోనే రూ.50 వేల కోట్ల అప్పు అయిందంటున్నారు? అధిక రేటుకు కొన్నారు అంటున్నారు?***

**జవాబు:** అమ్మ పెట్టదు.. అడుక్కోని తిననివ్వదు. కరెంటు ఎలా వస్తుంది చెప్పండి. అతి భయంకరంగా, అతి దారుణంగా ఉన్న కరెంటు వ్యవస్థని చక్కగచేసి, భవిష్యత్తుకు ప్రణాళికలు రచించి, అనేక పవర్‌ప్లాంట్లకు శ్రీకారం చుట్టి, ఎన్టీపీసీలో 4,000 మెగావాట్ల పవర్ ప్లాంట్

నిర్మాణానికి చర్యలు తీసుకున్నాం. కరెంటు ఉత్పత్తి వెంటనే కాదు కాబట్టి అందుబాటులో ఉన్నచోట కొనుక్కోక తప్పదు. విద్యుత్ అధికరేట్లకు కొన్నట్టు, యూనిట్ రూ.13 చొప్పున కొన్నట్టు బాకా, కాకా పట్టే మీడియా ద్వారా, అమ్ముడుపోయే కొన్ని యూట్యూబ్ చానళ్ల ద్వారా చెప్పారు. వాస్తవానికి రూ.3.90 చొప్పున మాత్రమే విద్యుత్ కొనుగోలు చేశాం. టారిఫ్ రెగ్యులేటరీ కమిషన్ ఉంటుంది. వాళ్లే ధరలు నిర్ణయిస్తారు. ఇందులో కంపెనీలకు, ప్రభుత్వాలకు ఎటువంటి పాత్ర ఉండదు. తెలంగాణ, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల ఈఆర్‌సీలు అప్రూవ్ చేసిన రేటు ఇది.

### ప్రశ్న: విద్యుత్‌పై కాంగ్రెస్ ఆరోపణలకు మీ సమాధానం ఏమిటి..?

**జవాబు:** అతి భయంకరరంగా, అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్‌రంగాన్ని అందరూ ఆశ్చర్యపడేలా, అన్ని వర్గాలవారికి 24 గంటల నిరంతర కరెంట్ ఇచ్చే ఏకైక రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దిన కేసీఆర్ దోషి అయితడా? అంతా సిద్ధంగా ఉన్నటువంటి వ్యవస్థను అందించలేని అర్భకులు మాపై చేసే ఆరోపణలు నిజం. ఇదా.. ఎవరిదైనా అంతరాత్మ ఒప్పుకుంటుందా. దీన్ని బుద్ధి ఉన్నవాళ్లేవరైనా ఒప్పుకుంటారా. ఇక నేను బాధ్యతలు అప్పగించిన విద్యుత్ సంస్థల సీఎండీ ప్రభాకర్‌రావు కరెంట్‌రంగంలో తలపండిన వ్యక్తి. ఆయనతోపాటు హైడల్ డైరెక్టర్ వెంకట్రాజం, భాగ్యత్‌రెడ్డి, రఘుమారెడ్డి వీళ్లంతా అద్భుతమైన టెక్నోక్రాట్స్. ఎప్పటికప్పుడు సమావేశం నిర్వహించుకుంటూ ఆలోచన చేసి అతి తక్కువ ధరలో కరెంట్ వచ్చేలా ప్రణాళికలు వేసేవాళ్లం. ఇదంతా పక్కనపెట్టి 'మమ్మల్ని బద్నాం చేస్తాం. మేం అసమర్థులం కరెంట్ ఇవ్వలేం.' అంటే ఇది ఎవరి తప్పు. అసలు నేరస్థులు, అసమర్థులు వాళ్లు.

## కాళేశ్వరాన్ని బలిస్తే ఊరుకోం

"గోదావరిలో వర్షాలు పడేకొద్దీ వరద పెరుగుతుంది. 70వేలు, 80వేలు, లక్ష క్యూసెక్కులకు పైగా వరదొస్తుంది. మేడిగడ్డ బ్యారేజీలు మొత్తం గేట్లు మూయకుండా వరద పోయేందుకు అటు చివరన రెండు, ఇటు చివరన రెండు, నాలుగు చొప్పున గేట్లు తెరుస్తుంటరు. మధ్యలో ఉన్న గేట్ల మూసి పెడతరు. నీళ్లు వచ్చినకొద్దీ కిందికి వదులుతుంటరు. కాలం గడుస్తున్నకొద్దీ నదీ ప్రవాహాన్ని గమనించుకుంటూ ఒక్కో గేట్ తెరుస్తుంటరు.

తన కండ్ల ముందే తెలంగాణను కాంగ్రెస్ నాశనం చేస్తున్నదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను సైతం నాశనం చేస్తున్నదని మండిపడ్డారు. తెలంగాణ నాశనమవుతుంటే తాను మౌనం పాటించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. 50వేల మంది రైతులను తీసుకుని పండబెట్టి తొక్కుకుంట పోయి మేడిగడ్డను రిపేర్‌చేయిస్తానని పునరుద్ఘాటించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తమకు ప్రయోజనం చేకూరిందని ప్రజలే చెప్తున్నరని, ఒకప్పుడు 50 టన్నుల వడ్లు పండించిన తెలంగాణ నేడు మూడున్నర కోట్ల టన్నులు ఎంట్ల పండించిందని కేసీఆర్ ప్రశ్నించారు. టీవీ ఇంటర్వ్యూలో కేసీఆర్ కాళేశ్వరంపై పూసగుచ్చినట్టు చెప్పిన వివరాలు ఇవీ..

### *ప్రశ్న: రైతులు రిపేర్ చేసుకొనుడు సాధ్యమా?*

***కేసీఆర్:*** ఎందుకు సాధ్యంకాదు. సాధ్యమే. ఐ విల్ డూ ఇట్. నా కండ్ల ముందే తెలంగాణను, కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నాశనం చేస్తుంటే నేను మౌనం పాటించే ప్రసక్తిలేదు. ఎవరడ్డొస్తరో రండి. 50వేల మంది రైతులను తీసుకుని పండబెట్టి తొక్కుకుంట పోయి రిపేర్‌చేయిస్త. పంపులు నడుపుత. ఇదే విషయాన్ని మొన్న కరీంనగర్ సభలో కూడా చెప్పిన.

### *ప్రశ్న: పొలిటిల్ స్టేట్‌మెంట్స్ సరే. ప్రభుత్వం చేయాల్సిన పని మీరెలా చేస్తారు?*

***కేసీఆర్:*** ప్రభుత్వ చేయాల్సిన పని చేయకపోతే ఏం చేయాలె. ఇది ప్రజాస్వామ్యం. ప్రభుత్వం మొండికేసి చేయకపోతే ప్రజానీకమే చేసుకుంటారు. మేం చేసి చూపిస్తాం. టైమ్ గెట్ ఇట్ డన్. ఇది కోటానుకోట్ల కుటుంబాలు. లక్షలాది రైతులు కుటుంబాలకు సంబంధించిన సమస్య. ఒక చీప్ పొలిటికల్ టాక్‌టిక్స్ కోసం, చిల్లర రాజకీయాల కోసం బలిపెడతమంటే ఎట్లా ఊరుకుంటాం. తెలంగాణ సమాజం ఎట్లా సహిస్తది. ఎందుకు ఊకోవాలె? ఇది నిజం కాదా? టన్నెల్స్‌కు ఏమన్నా అయ్యిందా? రిజర్వాయర్లకు ఏమన్నా అయ్యిందా? పంప్‌హౌజ్‌లకు ఏమైనా అయ్యిందా? కాల్వలకు ఎమైనా అయ్యిందా? మీది రెండు బ్యారేజీలకు ఏమన్నా అయ్యిందా? ఇంత వెర్రి చేతలా? ఈ గ్రౌటింగులు, గ్రోటింగ్‌లు ఎప్పుడూ ఉండేవే.

ఎన్నికలకు ముందే పగుళ్లు వచ్చాయి. ఎందుకు జరిగిందని నేను ఆరాతీసిన. అంతకు ముందు సంవత్సరంలో 28 లక్షల క్యూసెక్కుల భయంకరమైన వరదొచ్చింది. అప్పుడే కన్నెపల్లి పంప్‌హౌజ్ మునిగింది. దాన్ని రిపేర్ చేసినం. ఇంతకు ముందులేనట్టుగా ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ (ఓఅండ్ఎం) ఈఎన్సీ పోస్టును క్రియేట్‌చేసినం. నాగేందర్ అనే మంచి ఇంజినీర్‌ను నియమించినం. సీఈ దానిని సరిచేయాల్సి ఉండె. అది సర్దకపోవడం వల్ల ఇసుక కుంగి ఒక బ్లాక్ లో పగులొచ్చాయి. అట్లనే వదిలేస్తే కేసీఆర్‌ను, బీఆర్ఎస్ గవర్నమెంట్‌ను, కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను మరింత బద్నాం, డ్యామేజీ చేయాలన్న దురుద్దేశంతో వదిలేశారు.

ఇసుక కాఫర్ డ్యాం వేసినా పంపులు నీళ్లను పంపింగ్ చేస్తయి. కాంగ్రెసోళ్లు మొత్తం బ్యారేజీ కొట్టుకుపోవాలని చూశారు. ఈ ప్రభుత్వం ఈ ఒక్క బ్లాక్‌ను రిపేర్ చేయకపోయినా, మిగతా బ్లాక్ లు వందేండ్ల వరకు అలాగే ఉంటాయి. తెలంగాణ రావడానికి ఒకటిన్నర సంవత్సరాలకు ముందే మిషన్‌కాకతీయ ప్లాన్ చేసినం కాబట్టే కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి నీళ్లు తెచ్చినం. మిషన్ కాకతీయతో చెరువుల నీటి సామర్థ్యాన్ని పెంచినం. కట్టలు బందబస్తుచేసినం. మత్తళ్లు, చెరువులు, తూములు బందబస్తు చేసినం. ఎంత పెద్ద వరదొచ్చినా కొట్టుకు పోకుండా చేసినం. కాళేశ్వరం కాలువలు, గతంలో ఉన్న కాలువల ద్వారా 11వేల చెరువులు నింపినం. మీ టీవీ 9లోను ఎండాకాలంలో మత్తళ్లు దుంకుతున్న చెరువులు, చెక్‌డ్యామ్‌లు అన్న వార్తలొచ్చినయి. రూ. 4 వేలకోట్లు పెట్టి అన్ని ఉపనదులు, వాగులు, వంకల మీద 1200 చెక్‌డ్యామ్‌లు మంజూరుచేసినం. ఇప్పటికే ఐదారు వందలు నిర్మాణం పూర్తయినయి. హల్దీవాగు, కూడవెల్లి, మంజీరావాగు, నిజామాబాద్ జిల్లాలో పెద్దవాగు, కప్పలవాగు మీద చెక్‌డ్యామ్‌లు కట్టినం. మా ఎమ్మెల్యేలు నిలబడి చెక్‌డ్యామ్‌లు కట్టిచ్చారు. నీళ్లు కాల్వలకే ఇస్తం. వాగులకెట్ల ఇస్తమని ఇంజినీర్లు, ఐఏఎస్ లు అంటరు. వాళ్లకు తెలంగాణ ఆత్మ తెలియదు. మేం పరిపాలకులం కాబట్టి తెలంగాణ ఎట్లా బతుకుతదో మాకు తెలుసు. అందుకే భూగర్భజలాలను బోర్లు ఎంత ఎత్తిపోస్తే అంత భూగర్భజలాలను రీచార్జ్ చేసినం. మేడిగడ్డ బ్యారేజీలో నీళ్లను రెండోపంటకే తీసుకుంటాం. సెప్టెంబర్, అక్టోబర్‌లోనే నీళ్లు తీసుకుంటం. ఆ సమయంలో 75-100 టీఎంసీల నీళ్లు తీసుకుంటం.

మల్టీస్టేజ్ లిఫ్టుల ద్వారా పైకి పంపింగ్ చేస్తుంటం. కాబట్టి భూగర్భజలాలు పడిపోవు. బోర్లు ఎండిపోవు. పొలాలు ఎండిపోవు. ఇగ దొరికిండ్రని పిచ్చి అదుర్దాతో కేసీఆర్‌ను బద్నాం చేయవచ్చని మొత్తం మేడిగడ్డ బ్యారేజీ గోల్‌మాల్ అన్నట్టు ప్రచారం చేస్తుండ్రు. మేడిగడ్డ బ్యారేజీ కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఒక భాగం మాత్రమే. ఒక్క చిన్న ప్రాజెక్ట్ మాత్రమే. దీని వ్యయం నాలుగు నాలుగున్నర వేలు కోట్లు. ఈ ప్రాజెక్టులో 88 పిల్లర్లు ఉంటే మూడు పిల్లర్లలో ఒక్కో పిల్లర్‌కు 40-50 కోట్లు ఖర్చవుతుంది. మూడు పిల్లర్లు సరిచేస్తే 150 కోట్లలో అయిపోతుంది. ప్రాజెక్టుకేం ప్రమాదం రాలే. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం నుంచి స్వామిరెడ్డి అనే రైతు కాంగ్రెస్ దుర్మార్గులు కేవలం కేసీఆర్‌ను బద్నాంచేసేందుకు కాళేశ్వరం రిపేర్‌చేయక మన పొలాలు ఎండబెట్టిండ్రని పేపర్ల వ్యాసం రాసిండు.

***కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బరాజ్‌లు. అసంపూర్తిగా ఉన్నటువంటి ఎల్లంపల్లిని, మిడ్‌మానేరును పూర్తి చేయడం. ఇది మల్టీస్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం. 200 కిలోమీటర్ల టన్నెల్స్ ఉన్నాయి. 9 సర్జుపూల్స్ ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు కడుతున్నప్పుడు ఇక్కడికి వచ్చిన సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ కాళేశ్వరం ప్రాజెక్టు వండర్‌అని, ల్యాండ్‌మార్క్ అని ప్రశంసించారు. ప్రాజెక్టుకు లోన్ ఇచ్చినటువంటి ఆర్‌ఈసీ ప్రాజెక్టుకు 'ఏ' గ్రేడ్ ప్రాజెక్టుగా కితాబిచ్చింది. హైకోర్టు అప్పటి సీజేఐ రాఘువేంద్రసింగ్ చౌహాన్ మరో ఐదారుగురు జడ్జీలతో కలిసి కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించారు. నందిమేడారం పంప్‌హౌస్‌ను చూసిన ఆయన ఆశ్చర్యపోయి హైదరాబాద్‌కు వచ్చి 'కేసీఆర్ గారు మీరు అనుకుంటే ఏమైనా చేయగలుగుతారు. మాకు హైకోర్టు భవనం కట్టించండి' అని అడిగారు.***

**ప్రశ్న: కాళేశ్వరం ప్రాజెక్టుకు 90వేల కోట్ల ఖర్చయింది. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టు కట్టామని చెప్పగలరా?**

**కేసీఆర్:** మేం కాదు, ప్రజలే చెప్తున్నరు. ఐదేండ్లు ప్రజలు కాళేశ్వరం ఫలితాలు పొందిద్రు. ఒకప్పుడు 40-50 టన్నుల వడ్లు పండించిన తెలంగాణ మూడున్నర కోట్ల టన్నులు ఎట్ల పండిచ్చింది? ఇది కాళేశ్వరం పుణ్యం కాకపోతే. లెట్ ది కాంగ్రెస్ ఆన్సర్ ది పీపుల్? ఊరికే ఇష్టమొచ్చిట్లు మాట్లాడతామంటే కుదరదు. మూడున్నర కోట్ల టన్నుల వడ్లు పండిన మాట నిజమా? కాదా? మేం పండించిన పంటను అసమర్థ నరేంద్రమోదీ ప్రభుత్వం కొనకపోతే, ఎఫ్‌సీఐ తీసుకోక మొండికేస్తే తెలంగాణ క్యాబినెట్, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఢిల్లీలో ధర్నాచేయలేదా?

**ప్రశ్న: డ్యామ్ సేఫ్టీ అథారిటీ వచ్చి విచారించి తప్పు జరిగిందని రిపోర్ట్ ఇచ్చింది కదా?**

**కేసీఆర్:** ఇటీవలే ప్రధానమంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్‌లో గంగానది మీద బ్రిడ్జి కడుతుంటే బ్రిడ్జి కూలిపోయింది. బీహార్‌లో బ్రిడ్జి కూలిపోయింది. నదుల్లో, ఇసుకలో కట్టే ప్రాజెక్ట్‌లు కొట్టుకుపోతాయి. గతంలో కడెం డ్యామ్ కొట్టుకుపోయింది. నాగార్జునసాగర్ కట్టిన తర్వాత కుడివైపు కూలిపోయింది. మళ్లీ సరిచేశారు. మిడ్‌మానేరు ప్రాజెక్ట్‌ను కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తమ్ముడు కట్టిండు. ఒకటే వానకు కొట్టుకుపోయింది. ఆయన్ను జైలులో వేసినమా? కేసుపెట్టినమా? కట్టినప్పుడు జియాలజీ వాళ్లు టెస్టులు చేయలేదేమో, ఇంకోచోట కింద లీకేజీ ఏర్పడింది. దాన్ని మేం సరిచేసినం. తెలంగాణకు నీళ్లు రావాలె. పచ్చటిపంటలు పండాలె. ప్రజలు బతకాలన్నదే మా జిద్దు. మేం కాంగ్రెస్‌లా చిల్లర రాజకీయాలు చేయలే. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ప్రజలకు నీళ్లు ఇవ్వాలన్న తొందరలో ప్రజల మీదున్న ప్రేమతో తెలంగాణ ఆత్మను ఆవిష్కరించినోళ్లం కాబట్టి, ఉద్యమం చేసినోళ్లం కాబట్టి నీళ్లు తేవాలని తెచ్చినం. ఇచ్చినం. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఫలితాన్నిచ్చింది కదా! మూడున్నరకోట్ల టన్నుల పంటపండింది కదా. విజయవంతమైంది కదా.

**ప్రశ్న: కాళేశ్వరం ద్వారా కేవలం 90వేల ఎకరాలకే నీళ్లు ఇచ్చారని కాంగ్రెస్ అంటున్నది.**

**జావాబు:** ఇదంతా బ్లఫ్. ఈ కాకిలెక్కలు చెప్పడం మంచి పద్ధతి కాదు. తెలంగాణకు నీళ్లు ఇచ్చే ఒక వనరు గోదావరి. మేము కష్టపడి మేధోమథనం చేసి బ్రహ్మాండంగా కాళేశ్వరాన్ని తీసుకొచ్చాం. ఒక చిన్న లోపం జరిగింది. ఒక పన్ను ఊడితే.. మొత్తం 32 పండ్లు ఊడగొట్టి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఈ దెబ్బ కనిపిస్తది.

**ప్రశ్న: మేడిగడ్డను ఎలా బాగు చేయాలి? మంత్రి ఉత్తమ్‌కు, సీఎంకు మీరేమన్నా సాంకేతిక సలహా ఇవ్వగలరా?**

**జావాబు:** కాళేశ్వరంలో ఉన్న ఒక్క మేడిగడ్డ బ్యారేజ్‌లోని 7వ బ్లాక్‌లో 11 పిల్లర్లు ఉన్నాయి. వాటిల్లో రెండో మూడో క్రాక్ అయ్యాయి. ఆ బ్లాక్ మొత్తానికి సింగిల్ ర్యాఫ్ట్ తీసేసి కట్టాలన్నా ఖర్చు అయ్యేది రూ.400 నుంచి రూ.500 కోట్లే. మీరు చెయ్యకపోయినా మీ పరువు పోతది. ఒకవేళ కొట్టుకుపోవాలంటే మొత్తం పోదు.. ఆ ఒక్కబ్లాకే కొట్టుకుపోతుంది. అప్పుడూ మీ పరువే .

**ప్రశ్న: కాళేశ్వరం ప్రాజెక్టుకు 90వేల కోట్ల ఖర్చయింది. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టు కట్టామని చెప్పగలరా?**

**కేసీఆర్:** మేం కాదు, ప్రజలే చెప్తున్నరు. ఐదేండ్లు ప్రజలు కాళేశ్వరం ఫలితాలు పొందిద్రు. ఒకప్పుడు 40-50 టన్నుల వడ్లు పండించిన తెలంగాణ మూడున్నర కోట్ల టన్నులు ఎట్ల పండిచ్చింది? ఇది కాళేశ్వరం పుణ్యం కాకపోతే. లెట్ ది కాంగ్రెస్ ఆన్సర్ ది పీపుల్? ఊరికే ఇష్టమొచ్చిట్లు మాట్లాడతామంటే కుదరదు. మూడున్నర కోట్ల టన్నుల వడ్లు పండిన మాట నిజమా? కాదా? మేం పండించిన పంటను అసమర్థ నరేంద్రమోదీ ప్రభుత్వం కొనకపోతే, ఎఫ్ సీఐ తీసుకోక మొండికేస్తే తెలంగాణ క్యాబినెట్, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఢిల్లీలో ధర్నాచేయలేదా?

**ప్రశ్న: కాళేశ్వరంతో 98వేల ఎకరాలు మాత్రమే సాగైందని అంటున్నారు?**

**కేసీఆర్:** రబ్బిష్. మొత్తం 30-40లక్షల ఎకరాలు కాళేశ్వరంతోనే సాగవుతున్నది. కాళేశ్వరం లేకపోతే శ్రీరాంసాగర్ స్టేజ్-2 ఎక్కడుంది. తుంగతుర్తి, డోర్నకల్, సూర్యాపేట, మహబూబాబాద్ కు శ్రీరాంసాగర్ నీళ్లు వచ్చినయా. పేరుకది ఎస్సారెస్పీ స్టేజ్ -2. కానీ ఎప్పుడన్నా భూపాలపల్లి, నర్సంపేట ప్రాంతాలకు ఎప్పుడన్నా నీళ్లు వచ్చాయా? వరంగల్ జిల్లాకు కడుపునిండా నీళ్లు వచ్చాయా? ఎప్పుడూ కరీంనగర్ జిల్లా దాటకపోయేవి.

**ప్రశ్న: కాళేశ్వరం ద్వారా వ్యవసాయానికి అయ్యే ఖర్చుకంటే దానికయ్యే ఖర్చే ఎక్కువ అంటున్నారు. ఎకరానికి నీళ్లు ఇవ్వాలంటే లక్ష రూపాయలు ఖర్చు అవుతుంది?**

**జావాబు:** ఈ మంచి ప్రశ్న అడిగినందుకు నేను మిమ్మల్ని అభినందిస్తున్నాను. ప్రాణహిత చేవెళ్లను రాజశేఖర్‌రెడ్డి ఎందుకు మొదలు పెట్టారు? గోదావరం నుంచి నీళ్లు చేవెళ్లకు రావాలంటే ఇదే స్కేల్‌తోనే మొదలు పెట్టారు కదా? కల్వకుర్తి ఎందుకు మొదలుపెట్టారు? ఎందుకంటే ప్రాధాన్యతల క్రమంలో భౌగోళిక పరిస్థితులను అర్థం చేసుకొని, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రాజెక్టులు నిర్మి స్తాం. ఈ విషయాన్ని మేము అంసెబ్లీలో పదేపదే చెప్పాం. ప్రజలను బతికించడం కోసం, పరిశ్రమలు తీసుకురావడం కోసం, సాగు, తాగునీటి అవసరాలను తీర్చుకోవడం కోసం ప్రాజెక్టు కట్టాం.

అంతకుమించి మాకు మరే ప్రాధాన్యత లేదు. ఒక వేళ ఆ ప్రాజెక్టును కట్టకపోతే వచ్చే డబ్బులు ఏం చేయాలి? దేనికి ఖర్చు చేయాలి? ఎవరైనా ఎకనమిస్టు చెబుతురా? వారిదంతా బుర్రతక్కువ ఆలోచన. మళ్లీ బిందెలు పట్టుకోవాలి, ట్యాంకర్లు రావాలె, రైతులు భిక్షగాళ్లలాగ ఉండాలె, తెలంగాణ ఎడారిలాగ ఉండాలి, వలసలు పోవాలనేది ఈ ప్రభుత్వ ఆలోచనా? 60వేల కోట్లతో మొదలైన బడ్జెట్.. 3 లక్షల కోట్లకు బడ్జెట్‌ను ఎలా తీసుకొచ్చాం? దానిని పూర్తిస్థాయిలో వాడితేనే కదా.. దాని లాభాలు తెలిసేది. సీడబ్ల్యూసీ చైర్మన్‌గా కాళేశ్వరాన్ని సందర్శించి.. తన ఇంజినీర్లను పంపిస్తాం.. వారికి మంచి శిక్షణ దొరుకుతుందని నాకు ఆయన చెప్పారు

### *ప్రశ్న: ప్రాణహిత క్రెడిట్ కాంగ్రెస్‌కే ఇస్తారా?*

***జవాబు:*** ప్రభుత్వం ఏదైనా మంచి జరిగినప్పుడు ఆ మంచిని ఒప్పుకోవాలి. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపివేస్తాం అనే బదులు.. మేము చేసిన మంచి పనులను గుర్తిస్తే సరిపోతుంది. ఆ నాడు వైఎస్ హయాంలో కొనసాగిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కొనసాగించాం. అసెంబ్లీనే నేను స్వయంగా ఒప్పుకున్నా. కనీసం పేరు కూడా మార్చబోమని చెప్పా. వీటితోపాటు కేసీఆర్ కిట్, అమ్మ ఒడి, బస్తీ దావఖానా, పల్లె దావఖానా పెట్టాం. మాకంటే ఎక్కువ చేయాలి కానీ దిగజారకూడదు.

### *ప్రశ్న: మేడిగడ్డ గురించి ఇంకేమైనా చెబుతారా?*

***జవాబు:*** కాళేశ్వరంలో మేడిగడ్డ ఒక కాంపోనెంట్ మాత్రమే. జరిగింది చాలా చాలా చిన్న క్రాక్ మాత్రమే. దాన్ని బూతద్దంలో చూడొద్దు. కొత్తగా కట్టిన ప్రాజెక్టులు సెటిల్ అవుతుంటే కొన్ని సమస్యలు వస్తాయి. వాటిని పరిష్కరించాల్సిందే. శ్రీశైలంలో కూ డా చేశారు. దేశంలో అన్ని చోట్లా చేస్తారు. కేసీఆర్‌ను బద్నాం చేద్దామనే ప్రయత్నం ఆపాలి. లేకపోతే ప్రభు త్వం వదిలేస్తే ఊరుకోం. ఇది ప్రజాయుగం. ప్రజలే పోయి దాన్ని నిర్మించుకుంటారు.

**ప్రశ్న: కాళేశ్వరం ప్రాజెక్టులో మొత్తం అవినీతి జరిగింది. అవినీతి కోసమే ఈ ప్రాజెక్టు నిర్మించారని కాంగ్రెస్ ఆరోపిస్తున్నది. కాళేశ్వరంలో అసలు ఏం జరిగింది?**

***జవాబు:*** ఇది ఒక్క కాళేశ్వరానికి సంబంధించిన అంశం కాదు. తెలంగాణ నదులు, నీళ్లు ఇలా అన్నింటికి సంబంధించినది. మనకు ఉండేవి రెండే రెండు నదులు ఒకటి గోదావరి, మరొకటి కృష్ణానది. ఉమ్మడి పాలనలో సమైక్య పాలకులు తెలంగాణపై వివక్ష చూపారు. చేస్తమని చెప్పిన ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. ఇక తెలంగాణ ఉద్యమానికి గులాబీ జెండాకు జడిసి రెండోదశ ప్రారంభించామని చెప్పి అక్కడింత ఇక్కడింత చేశారు. దేవాదులు పూర్తికాలేదు, నెట్టెంపాడు పూర్తికాలేదు. బీమా, కోయిల్‌సాగర్, కల్వకుర్తి ఎత్తిపోతల ఇలా ఏదీ పూర్తికాలేదు. ఎల్లంపల్లి పూర్తికాలేదు, మిడ్ మానేరు పూర్తికాలేదు.. అన్నీ అసంపూర్తే. ఇక తెలంగాణ వచ్చింది మేం అధికారంలోకి వచ్చాం. తెలంగాణకు ఎత్తిపోతలే తప్ప మరో గత్యంతరం లేదనేది సత్యం. తెలంగాణ భౌగోళిక వ్యవస్థ ఆ విధంగా ఉంటుంది. తెలంగాణ రెండు బేసిన్లుగా ఉంటుంది. కృష్ణా, గోదావరి బేసిన్లుగా ఉంటుంది. మహారాష్ట్ర నుంచి వచ్చిన గోదావరి తెలంగాణలో కందకుర్తి గ్రామం వద్ద కలుస్తుంది. ఇది మంజీర, గోదావరి నదులు కలిసే ప్రదేశం. ఇక్కడ 323 మీటర్ల ఎత్తులో ఉంటుంది.

మేడిగడ్డ బ్యారేజీ(కాళేశ్వరం ప్రాజెక్టు) 85 మీటర్ల ఎత్తులో, సమ్మక్క బ్యారేజ్ వద్ద 70 మీటర్లు, సీతమ్మ సాగర్ 47 మీటర్ల ఎత్తులో ఉంటుంది. గోదావరి క్యాచ్‌మెంట్ ఏరియా ఎంత పెద్దగా ఉంటదంటే.. దీన్ని 'గ్యాంజెస్ ఆఫ్ ది సౌత్' గా పిలుస్తారు. 3,00,812 చదరపు కిలోమీటర్లు ఉంటుంది. ఇది దాదాపు 7.70 కోట్ల ఎకరాలకు సమానం. ఇంత ప్రాంతంలో కురిసే వర్షం ఈ నదికి వస్తుంది. 1974 లో ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చినప్పుడు బచావత్ గారు సబ్ డివిజన్ మాదిరిగా తీసుకుని నీళ్లు పంపిణీ చేశారు. పలానా సబ్ డివిజన్ వరకు మహారాష్ట్రకు, మరో సబ్ డివిజన్ వరకు మధ్యప్రదేశ్‌కు, కర్ణాటక, ఒడిశాకు సబ్ డివిజన్ల వారీగా నీళ్లు కేటాయించారు. మిగిలిన నీళ్లు మొత్తం ఆంధ్రప్రదేశ్ కు చెందుతాయని చెప్పారు. దీనిపై సుమారు 1500 టీఎంసీలు ఉంటాయని లెక్కకట్టారు. దీని కన్నా చాలా ఎక్కువగా ఉంటుంది.

కానీ ఈ నీళ్లు ఎక్కడ ఉంటాయంటే.. గోదావరి నదికి మూడు ముఖ్యమైన ఉపనదులు ఉన్నాయి. ప్రాణహిత పెద్ద ఉపనది. ఆ తర్వాత ఇంద్రావతి, ఆ తర్వాత శబరి. ఇందులో 1700 టీఎంసీల నీళ్లు తీసుకొచ్చే నది ప్రాణహిత. 650-700 టీఎంసీల నీళ్లు ఇంద్రావతిలో, 400-600 టీఎంసీల నీళ్లు తెచ్చేది శబరి. ఇందులో శబరి ఆంధ్రప్రాంతంలోని పోలవరానికి ఉపయోగపడుతుంది. ఇక తెలంగాణకు ఉన్న అవకాశం ఇంద్రావతి లేదా ప్రాణహిత. ఇంద్రావతిలో వరద ఒకేసారి వేగంగా వస్తుంది, ఆ తర్వాత ఆగిపోతుంది. ఇక ఏకైక జీవనది ప్రాణహిత. అసలు ప్రాణహిత లేకుంటే గోదావరి నదే లేదు. నీళ్లు ఎక్కడి నుంచి తీసుకోవాలంటే ప్రాణహిత నుంచి మాత్రమే. సమైక్య పాలకులు కేటాయించిన 968 టీఎంసీలు వాడుకోవాలంటే ప్రాణహిత మాత్రమే అవకాశం. గోదావరి బేసిన్‌లో హయ్యెస్ట్ పాయింట్ 680 మీటర్ల ఎత్తులో ఉంటుంది. అక్కడ 15 టీఎంసీల కొండపోచమ్మ సాగర్ నిర్మించినం. 85 మీటర్ల నుంచి 680 మీటర్లకు రావాలి.. ఇది గోదావరి కథ. ఇక కృష్ణ... కృష్ణలో శ్రీశైలం నుంచి తీసుకోవాలి. కృష్ణ బేసిన్‌లో హయ్యెస్ట్ పాయింట్ లక్ష్మీదేవిపల్లి గ్రామం. ఇది 670 మీటర్ల ఎత్తు. తెలంగాణలో పాలించిన కాకతీయులు పుణ్యాత్ములు... వాళ్లకు ఆ టెక్నాలజీ ఎక్కడి నుంచి వచ్చిందో తెలియదు కానీ ఈ పరిస్థితిని గమనించి 75వేలకు పైగా చెరువులను నిర్మించారు.

ఆ తర్వాత వచ్చిన కుతుబ్‌షాలు, నిజాంలు కూడా ఆ పరంపర కొనసాగించారు. అసలు తెలంగాణ జీవిత ఆధారమే ఆ చెరువులు. సమైక్య రాష్ట్రం ఏర్పడిన తర్వాత దీనికి మైనర్ ఇరిగేషన్ అని పేరుపెట్టి.. ఒక్క రూపాయి కూడా బడ్జెట్ ఇచ్చేవారు కాదు. దీన్ని మొత్తం ధ్వంసం చేశారు. చెరువులు మొత్తం తాంబాలాలుగా మారిపోయాయి. తూంలు కూలిపోయాయి. చెరువుల ఉనికే కోల్పోయింది. దీంతో తెలంగాణలో భూగర్భ జలాలు పడిపోయాయి. 500-800 ఫీట్లు బోర్ వేస్తేగానీ నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణకు నీళ్లు కావాలి. ఏం చేయాలి. ఎత్తిపోతలను కేసీఆర్ తలపెట్టలేదు. సమైఖ్య పాలకులే దీనికి నాంది పలికారు. మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి కావచ్చు, కిరణ్‌కుమార్‌రెడ్డి కావొచ్చు ప్రాణహిత చేవెళ్ల, కాంతనపల్లి, దేవాదుల పేరుపై ఎత్తిపోతల పథకాలను ఇచ్చారు. కృష్ణాపై కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు పేరుతో ఇచ్చారు. నీళ్లు తీసుకొని ఎత్తులోకి తీసుకురావాలి.

**ప్రశ్న: కేఆర్ఎంబీ వివాదంపై మీరేం చెబుతారు?**

**జావాబు:** కేఆర్ఎంబీని మేము దద్దరిల్లిచ్చాం. 'మా రెండు రాష్ట్రాల మధ్య నువ్వొక సమన్వయ కర్తవు మాత్రమే. నువ్ మాకు బాస్‌వు కాదు. బీకేర్‌ఫుల్' అని చెప్పాం. ప్రాజెక్టులు అప్పగించమంటే మేము అప్పగించలేదు. వీళ్లు పోయి కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించారు. నేను గొడవ చేస్తే అసెంబ్లీ ఎజెండా పక్కకు పెట్టి మళ్లీ రెజుల్యూషన్ పెట్టారు. ఇవన్నీ ప్రజలు చూస్తున్నారు. నిన్నటికినిన్న గోదావరి కింద ఉన్న టెయిల్‌పాండ్‌లో ఏపీ ప్రభుత్వం దురాక్రమణ చేసి నీళ్లు ఎత్తుకుపోయింది. వీళ్లు ప్రభుత్వం నడుపుతున్నారా? ఏం చేస్తున్నారు? గుడ్లు అప్పగించి చూస్తున్నారు. ప్రజలకు సమాధానం చెప్పాలి. అందుకే అసమర్థ, అవివేక, ఉన్న వసతులు వాడుకోలేని అర్భక ప్రభుత్వం ఇది. మిషన్ భగీరథ ఇంటేక్ పాయింట్ అది. అది ఖాళీ అయితే నీళ్లు ఎక్కడ్నుంచి ఇవ్వాలి.

★★★

> మేము కాళేశ్వరాన్ని సందర్శించాం. చాలా ప్రణాళికా బద్ధంగా నిర్మించారు. నాణ్యతతో కూడిన పనులు జరిగాయి. తెలంగాణకు ఇదొక లాండ్‌మార్క్‌ప్రాజెక్ట్. నేను ఈ ప్రాజెక్టును సందర్శించినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాను. ఇదొక పెద్ద ప్రాజెక్ట్, చాలా చాలెంజింగ్ ప్రాజెక్ట్. శాస్త్ర, సాంకేతికంగా,నాణ్యమైన పద్ధతిలో నిర్మాణం జరిగింది.
>
> -సీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ మసూద

★★★

**ప్రశ్న: ప్రతిపక్షంగా బీఆర్ఎస్, కేసీఆర్ ఎలాంటి పాత్ర పోషించబోతున్నారు?**

**జావాబు:** ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో ప్రజల పక్షాన బలంగా వాదించే పంచ్ కావాల్సి ఉన్నది. ప్రభుత్వ నియంతృత్వాన్ని ఎదుర్కొని, ప్రజల కష్టాలు, సమస్యల పరిష్కారానికి పంచ్‌గా పనిచేస్తాం. రాబోయే కాలంలో బీఆర్ఎస్సే ప్రజల బలం, శక్తిగా పనిచేస్తుంది. బీఆర్ఎస్ ఎల్లప్పుడూ తెలంగాణ ప్రజల పక్షాన పోరాడుతుంది. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నిస్తూనే ఉంటాం. మళ్లీ అధికారంలోకి వస్తాం.

**ప్రశ్న: కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా పనిచేస్తున్నది?**

**జావాబు:** కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలల్లోనే అట్టర్‌ఫ్లాప్ అయ్యింది. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్ద ఎదురు దెబ్బతినబోతున్నది. బీజేపీకి తెలంగాణలో స్పేస్ లేదు. బీఆర్ఎస్ 8 నుంచి 12 స్థానాలు గెలుస్తున్నది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి సికింద్రాబాద్‌లో గెలిచే అవకాశం లేదు. అక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి గెలుస్తున్నాడు. రాష్ట్రాన్ని కాపాడుకుంటూనే, జాతీయ స్థాయిలో ప్రభావం చూపుతాం. మహారాష్ట్రలో బీఆర్ఎస్‌కు చాలా బాగుండే. అక్కడ రెండు పార్టీ కార్యాలయాలను కూడా ఏర్పాటుచేశాం. అక్కడి ప్రజలందరూ బీఆర్ఎస్ వెంట నడిచారు. దురదృష్టకరంగా ఇక్కడ ప్రభుత్వం కోల్పోయాం. లేకుంటే మహారాష్ట్రలో మంచి ప్రభావం చూపేవాళ్లం. పార్లమెంటు ఎన్నికల్లో మోదీ పరిస్థితి కూడా ఆశాజనకంగా లేదు. మోదీ చెప్తున్నట్టు 400 సీట్లు వచ్చేది లేదు. మొదటి విడత ఎన్నికల్లో బీజేపీకి ఆశించిన విధంగా ఫలితాలు రావడం లేదు. రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారంలోకి వస్తాం. కేంద్రంలో ప్రభావం చూపుతాం.

**ప్రశ్న: ఏపీలో జరిగే ఎన్నికల్లో ఎవరు గెలిచే అవకాశం ఉన్నది? ఎవరు గెలిస్తే బాగుంటుంది?**

**జావాబు:** ఏపీ ఎన్నికల్లో ఏమి జరిగినా మాకు సంబంధం లేదు. చంద్రబాబు గెలిచినాక జగన్ గెలిచినా మాకు బాధలేదు. మాకు అందుతున్న సమాచారం ప్రకారం.. మళ్లీ జగన్ గెలిచి అధికారంలోకి వచ్చే అవకాశం ఉన్నది. ప్రస్తుత ఎన్నికల్లో కలుగజేసుకోవడం లేదు. భవిష్యత్తులో పరిశీలిస్తాం.

**ప్రశ్న: బీఆర్ఎస్‌గా పేరు మార్చిన తర్వాతనే పార్టీ ప్రభావం కోల్పోయిందనుకోవచ్చా? మళ్లీ బీఆర్ఎస్ పేరును టీఆర్ఎస్‌గా మార్చే అవకాశం ఉన్నదా?**

**జావాబు:** ప్రజల అభిమానం ఉన్నంతకాలం పార్టీల గుర్తులు,పేర్లు మార్చినంత మాత్రంలో నష్టం జరుగదు. టీడీపీలో పనిచేసిన 20 ఏండ్లపాటు సైకిల్ గుర్తుపై, ఆ తర్వాత రైతునాగలి గుర్తుపై, సిద్దిపేటలో ఒకసారి బస్సు గుర్తుపై గెలిచా. ఆ తర్వాత కారు గుర్తుపై గెలిచి, పదేండ్లపాటు ముఖ్యమంత్రిగా సమర్థంగా పనిచేశాను. పార్టీ పేరు మార్చినంత మాత్రాన ఓడిపోయామనుకో వడం లేదు.

ప్రజలకు కావాల్సిన అన్ని అవసరాలు తీరినందున, ఒకసారి కాంగ్రెస్‌ను గెలిపిద్దామనుకున్నారు. నాలుగు నెలల్లోనే ప్రజలకు ఆ పార్టీ రంగు తెలిసింది. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ పేరును టీఆర్ఎస్‌గా మార్చే ఆలోచన లేదు. అది సాధ్యం కాదు. ఎన్నికల కమిషన్ దగ్గర ఒక పార్టీ పేరు రద్దు అయిన తర్వాత ఐదేండ్ల వరకు దానిని ఫ్రీజింగ్ చేస్తుంది. మళ్లీ పార్టీ పేరు మార్చే ఆలోచన లేదు.

## ప్రశ్న: బీఆర్ఎస్ కార్యకర్తలకు ఏమి చెప్పదలచుకున్నారు?

**జావాబు:** బీఆర్ఎస్ కార్యకర్తలకు ఒక్కటే చెప్తున్నాను. అక్కడక్కడ కార్యకర్తలపై జరుగుతున్న దాడుల గురించి తెలుసు. కాంగ్రెస్ నాయకులు మిమ్మల్ని వేధిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మీరు కన్‌ఫ్యూజ్ కావొద్దు. ఈ రోజు నా ఇంటర్వ్యూను రాష్ట్రంలోని కార్యకర్తలందరూ చూసి ఉంటారు. ఏ కొద్దిమందో మిస్ అయ్యి ఉంటారు. అద్భుతమైన పద్ధతిలో మళ్లీ మన పార్టీ అధికారంలోకి వస్తుంది. ఎందుకంటే, మనం తెలంగాణ సైనికులం. తెలంగాణ తేవడం కోసం ఆనాడు ఆకలికి అటుకులు బుక్కి పనిచేశాం. జైళ్లకు పోయి పనిచేశాం. తెలంగాణ ప్రజలకు తెలంగాణ సాధించి పెట్టినం. పదేండ్లు ఏ వర్గానికీ పక్షపాతం లేకుండా, కులం, మతం విచక్షణ లేకుండా అన్ని వర్గాల ప్రజలను కంటికి రెప్పలా, కంటిపాపలా కాపాడుకున్నాం. రేపు మళ్లీ భవిష్యత్తు మనదే. అందరూ ఎవరి స్థాయిలో వాళ్లు పనిచేయండి.

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా పనిచేయండి. సర్వేల ప్రకారం 8 నుంచి 12 స్థానాల మధ్య మన ఎంపీలు గెలవబోతున్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలతో మళ్లీ పార్టీ బ్రహ్మాండంగా ముందుకు పోతది. శక్తివంచనా లేకుండా మన పార్టీ ఎంపీలను గెలిపించండి. బీఆర్ఎస్ కార్యకర్తల మీద దాడులు, దౌర్జన్యాలు జరిగితే, పార్టీ తరపున కేసులు కొట్లాడటానికి పార్టీ లీగల్‌సెల్‌కు రూ.10 కోట్ల నిధులు కేటాయించాను. నాయకులకు నెంబర్లు కూడా ఇచ్చాం. వెంటనే పార్టీ రియాక్ట్ అవుతుంది. కేసీఆర్ రియాక్ట్ అవుతాడు. మరీ దాడులు తీక్షణంగా ఉంటే కేసీఆరే గద్దలెక్క వాలుతాడు. కాపాడుకుంటాడు. నాయకులు కొంత అటు..ఇటుగా ఉన్నారు. కానీ, కార్యకర్తలు ఉత్సాహంగా, ధైర్యంగా, మొండిగా ఉన్నారు. మీ కదలికలు నాకు కనిపిస్తున్నాయి. కార్యకర్తలు అలానే ఉండండి.

కేసీఆర్ రియాక్ట్ అవుతాడు. మరీ దాడులు తీక్షణంగా ఉంటే కేసీఆరే గద్దలెక్క వాలుతాడు. కాపాడుకుంటాడు. నాయకులు కొంత అటు..ఇటుగా ఉన్నారు. కానీ, కార్యకర్తలు ఉత్సాహంగా, ధైర్యంగా, మొండిగా ఉన్నారు. మీ కదలికలు నాకు కనిపిస్తున్నాయి. కార్యకర్తలు అలానే ఉండండి. తెలంగాణపై మన బాధ్యతలు తీరలేదు. తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు

**ప్రశ్న: ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డికి ఏమి చెప్పాలనుకుంటున్నారు?**

**జావాబు:** బాధ్యత మీకు కొత్తగా దొరికింది. సీఎం ఇప్పటికైనా మంచిగా, గంభీరంగా పనిచేయండి. ఈ చిల్లర, మల్లర అపవాదులు పెట్టే పిచ్చి ప్రయత్నాలు మానుకోండి. ప్రజలకు మంచి పనులు చేసి, మంచి పేరు తెచ్చుకోండి. ప్రభుత్వానికి శుభం కలగాలని కోరుకుంటున్నాను.

**ప్రశ్న: కేసీఆర్‌ను చేతికర్రతో చూడటం బాగా అనిపించడం లేదు. ఎంతకాలం ఇది వాడాలి?**

**జావాబు:** డాక్టర్ మరో ఆరు నెలలు చేతికర్ర వాడాలని సూచించారు. మరోసారి పడిపోకుండా సపోర్టింగ్ కోసం వాడమన్నారు. వాడుతున్నాను. హిప్ రీప్లేస్ చేశారు. సర్జరీ చేసినచోట అప్పుడప్పుడు నొప్పిగా ఉంటుంది.

**ప్రశ్న: భవిష్యత్‌లో కేటీఆర్, హరీశ్‌రావు ఇద్దరిలో ఎవరో ఒకరు ఎమర్జ్ కావాలని అంటారా? లేక ఎవరో ఒకర్ని మీ వారసులుగా ఎంపిక చేస్తారా?**

**జావాబు:** అలాంటిది నేను ఎప్పుడూ ప్రోత్సహించలేదు. ప్రాసెస్‌లోనే కావాలి. ప్రజల నుంచి కావాలి. పార్టీ నాయకుల నుంచి కావాలి. లేదంటే అది శాశ్వతంగా నిలబడదు.

**ప్రశ్న: మీకు 39 మంది ఉన్నరు, పాతిక మంది వస్తే ఈజీగా గవర్నమెంట్‌ను ఫామ్ చేయొచ్చు కదా..**

**జావాబు:** ఈజీగా.. దానికి పెద్ద ఇష్యూ ఏమున్నది? నేను జ్యోతిష్యం చెప్పలేను కానీ, దేరీజ్ ఎవరీ పాసిబులిటీ. నేను చెప్పిన లాజిక్ ఏందంటే.. 119లో మాకు 111 సీట్లు ఉంటేనే బీజేపోళ్లు వచ్చి ఇక్కడ దుకాణం పెట్టిండ్రు. ఈ 64 మంది ఉన్న కాంగ్రెస్‌ను వీళ్లెక్కడ బతికనిస్తరు? పార్లమెంట్ ఎన్నికల తర్వాత అతి కొద్ది సమయంలో అదే జరుగుతుంది.

మాకు వస్తున్న సమాచారం ప్రకారం కుండబద్దలు కొడుతున్నా. హిమాచల్‌ప్రదేశ్‌లో ఆల్‌రెడీ బీజేపీ బొక్క పెట్టేసింది. ఎన్నికల తర్వాత పది రోజులకో, పదిహేను రోజులకో ఫినిష్, ధామ్. నరేంద్రమోదీ బాంబు పడ్తది. కర్ణాటకలో మరో బాంబు పడేయడానికి రంగం సిద్ధమైంది. దాన్ని మింగేస్తరు. దాని తర్వాత తెలంగాణదే.

***ప్రశ్న: అప్పుడు బీఆర్ఎస్ పార్టీ స్టాండ్ ఏమిటి? కాంగ్రెస్ పార్టీ పడిపోయే పరిస్థితి వస్తే..***

***జావాబు:*** మేము ప్రజాస్వామిక వాదులం. నేను ఒక మాట చెప్తున్నా.. ఎన్నికల ముందు కూడా చాలా సందర్భాల్లో చెప్పిన. నిజంగా కూడా బీఆర్ఎస్ ఒకసారి ఓడిపోతే మంచిదే అని చెప్పిన. అప్పుడు తేడా తెలుస్తది.. మళ్లీ వెంటనే నెక్ట్స్ టర్మ్‌లో బీఆర్ఎస్ గవర్నమెంట్ వస్తది. మనం ఇరవై ఏండ్లు నిశ్చింతంగా, కదలకుండా ఉంటామని చెప్పిన. ఎందుకంటే, ప్రజలకు మన విలువ తెలుస్తది అని చెప్పి. గాడిద ఉంటే కదా గుర్రం విలువ తెలుస్తది అని అన్న.

***ప్రశ్న: తెలంగాణ గురించి, తెలంగాణ పరిస్థితుల గురించి అణువణువు మీకు తెలుసు. మీరు చెప్తున్న పరిస్థితి వస్తే.. ఏ ప్రభుత్వం ఏర్పడాలన్నా బీఆర్ఎస్ పార్టీ డైరెక్ట్, ఇన్‌డైరెక్ట్ సపోర్టు లేకుండా జరగదు. అప్పుడు కేసీఆర్ స్టాండ్ ఏమిటి? బీఆర్ఎస్ స్టాండ్ ఏమిటి? సంకీర్ణ ప్రభుత్వం వైపు ఆలోచిస్తారా? మళ్లీ ఎన్నికలకు వెళ్లడం మీద దృష్టి పెడుతారా?***

***జావాబు:*** మేము ప్రజాస్వామికవాదులం. మేం గెలిచినప్పుడు బీజేపీ బాధ పెడితే బాధపడ్డాం. ఈ గవర్నమెంట్ ఐదేండ్లు ఉండాలని కోరుకుంటాం. అప్పుడే పూర్తి రంగు బయట పడ్తది. వీళ్ల శక్తి సామర్థ్యం, తెలివితేటలు అన్నీ బయటపడుతయి. అప్పుడు ఆటోమెటిక్‌గా బీఆర్ఎస్ బ్రహ్మాండంగా గెలుస్తుంది. కానీ, మీరు చెప్తున్న పరిస్థితి వస్తే సందర్భాన్ని బట్టి ఆలోచిస్తాం.

***ప్రశ్న : బీఆర్ఎస్ పార్టీ పనై పోయింది, ఇక రేపో ఎల్లుండో చీలిపోబోతున్నది అని పదే పదే అంటున్నరు?***

***జావాబు:*** అట్లా ఎప్పుడూ అయిపోదు కదా.. అదే అజ్ఞానం అని అనేది. పదేండ్లు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్.. అలా అయిపోలేదు కదా. సమైక్య రాష్ట్రంలో చంద్రబాబు పదేండ్లు ప్రతిపక్షంలో ఉన్నరు.

మళ్లీ ఏపీ విభజన తర్వాత ఏపీకి ముఖ్యమంత్రి అయ్యారు. అట్లా అనుకుంటరా ఎవరైనా? అట్లా అనుకోవడమే మూర్ఖత్వం. అదే మంచిది కాదు. ఆ పిచ్చి ప్రయత్నాలు బంద్ చేసి, మీరు ప్రజలకు ఇచ్చిన ఆరు వాగ్దానాలు నెరవేర్చండి.

**ప్రశ్న: మీ ప్రభుత్వం టెలిఫోన్ ట్యాపింగ్ చేసిందా? లేదా?**

**జవాబు:** సమాచార సేకరణ నిమిత్తం ప్రభుత్వాల దగ్గర ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ ఉంటుంది. అందులో కౌంటర్ ఇంటెలిజెన్స్, ఎస్ఐబీ, ఎస్‌బీఐ ఇలా వివిధ విభాగాలు ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఏ దేశానికైనా, ఏ రాష్ట్రానికైనా అనేక స్థాయిల్లో నిఘా వ్యవస్థ, వేగులు ఉండటం అత్యంత సహజమైన విషయం. వాళ్లకు ప్రభుత్వాలు రహస్యంగా నిధులు ఇస్తాయి. నేర నిరోధక విభాగం కాబట్టి, ముందే సమాచారం సేకరించేందుకు అనేక మార్గాలు ఎంచుకుంటారు. అవసరమైతే, ఫోన్ ట్యాపింగ్ చేయాలనుకుంటే చేస్తారు. టెలిగ్రాఫిక్ యాక్ట్-1898 ప్రకారం ప్రభుత్వాలకు, పోలీసులకు ఆ అధికారాలు ఉంటాయి. దీనికి సీఎం, మంత్రులకు సంబంధం ఉండదు. హోంశాఖ మంత్రి స్థాయిలోనే ఉంటుంది. హోంశాఖ కార్యదర్శి అనుమతి తీసుకొని బాజాప్తా ఇంటర్‌సెప్ట్ (ట్యాపింగ్) చేస్తరు. ఇవి ముఖ్యమంత్రికి తెలియదు. అవసరమైతే సీఎంలు కొన్ని రిపోర్టులు అడుగుతారు. ఇవి పూర్తిగా పరిపాలనా సంబంధమైన అంశాలు. ఇప్పుడున్న ప్రభుత్వం బుర్ర తక్కువ ప్రభుత్వం కాబట్టి దానిని కూడా రాజకీయం చేసింది.

**ప్రశ్న: మీ ప్రభుత్వం పూర్తిగా లీగల్‌గా ట్యాపింగ్ చేసిందంటారా? విదేశాల నుంచి ప్రైవేట్ సాఫ్ట్‌వేర్ తెప్పించి, రాజకీయ నాయకుల ఇండ్ల చుట్టూ పెట్టి రాజకీయంగా కంట్రోల్ చేయడానికి ప్రయత్నించారని ఆరోపిస్తున్నారు కదా?**

**జవాబు:** నా దృష్టికి వచ్చిన మేరకు పూర్తిగా చట్టపరంగా జరిగింది. ఎవరైనా అధికారి అక్రమంగా చేస్తే, ఆ సంగతి డిపార్ట్‌మెంట్ చూసుకుంటుంది. అలాంటి దుర్మార్గమైన పనిచేస్తే శిక్ష అనుభవిస్తారు. దానికి పొలిటికల్ ప్రభుత్వానికి సంబంధం ఉండదు. పోలీసులు తమ అవసరాల నిమిత్తం ఏ పరికరాలు కొన్నారు? ఏ వస్తువులు వాడారు? వంటివి మాకు తెలియదు. సీఎం ఆ పని పట్టించుకోరు. అది పోలీసుల అంతర్గత వ్యవహారం. డీజీపీ, హోం సెక్రెటరీ వంటివారి పని.

వాళ్ల పని అడుతుగం, పనితీరు చూస్తం, బడ్జెట్ సపోర్ట్ చేస్తాం. అంతే. రాజకీయ అవసరాల కోసం ఇంటర్‌సెప్షన్‌ను వాడుకున్నామో లేదో నాకు తెలియదు. నాకు రిపోర్టులు మాత్రమే వస్తాయి. చాలా విషయాల మీద రిపోర్టులు అడుగుతాం. పోలీసులు కొన్ని ఆటోమేటిక్‌గా ఇస్తారు. దీనిని ఏదో ప్రపంచం మునిగిపోతున్నదన్నట్టు రాజకీయం చేయడం సరికాదు.

***ప్రశ్న: ఇప్పుడున్న సీఎం కూడా ట్యాపింగ్ చేస్తున్నారంటారా?***

***జావాబు:*** ఇప్పుడున్న సీఎం తన స్థాయిని దిగజార్చుకుంటాడేమో కానీ.. నేను దిగజారను. అలాంటి చీప్ ఆరోపణలను సీఎం మీద పెట్టదలుచుకోలేదు.

***ప్రశ్న: నిఘా వ్యవస్థను రాజకీయ నాయకులపై నిఘా పెట్టేందుకు వాడుకున్నారని ఆరోపిస్తున్నారు***

***జావాబు:*** ఇది సిల్లీ, థర్డ్ క్లాస్ ఆరోపణ. లా అండ్ ఆర్డర్ కాపాడటానికి, ప్రతీప శక్తులను అడ్డుకోవడానికి పలు మార్గాల్లో సమాచారం సేకరిస్తుంటారు. అందులో ఇంటర్‌సెప్షన్ ఒకటి. అది అధికారికంగా చేస్తారు. అవసరమైతే, నెట్‌వర్క్ కంపెనీలను కూడా అడుగుతారు. అంతేకానీ, 'ఫలానా వ్యక్తుల ఫోన్లను ట్యాప్ చేసినం' అని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పరు. ఇప్పుడున్న ముఖ్యమంత్రికి కూడా రోజూ ఇంటెలిజెన్స్ బ్రీఫింగ్ వస్తుంది. దీనిని కూడా రాజకీయం చేయడమంత దివాళాకోరుతనం ఇంకోటి ఉండదు.

***ప్రశ్న: పది సంవత్సరాలు ఉద్యమం చేశారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. 20 సంవత్సరాలు తెలంగాణతో మమేకం అయ్యారు. తెలంగాణకు సంబంధించిన ప్రతిదాంట్లోనూ మీ భాగస్వామ్యం కనిపిస్తుంది. అలాంటి మిమ్మల్ని ప్రజలు ఎందుకు ఓడించారు? మిమ్మల్ని ఓడించారా? ఎమ్మెల్యేలను ఓడించారా?***

***జావాబు:*** మేము కులం, మతం, వర్గం అనే భేదం లేకుండా అన్ని రకాల ప్రజలను, అన్ని రకాల స్కీంలు అందించి ఆదుకున్నాం. కంటికి రెప్పలా కాపాడుకున్నాం. ఎవరికీ ఏ లోటు రానివ్వలేదు. అందరినీ ఆదుకున్నాం. రైతుబంధు ఇచ్చాం. పంటలు కొన్నాం. నీళ్లు వచ్చాయి. కరెంటు వచ్చింది. కడుపు నిండిపోయింది. దాని మీద కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చింది.

రైతుబంధు మేము రూ.10 వేలు ఇస్తే వాళ్లు రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. మేము పింఛన్ రూ.2 వేలు చెప్పితే వాళ్లు రూ.4వేలు చెప్పారు. మేము కల్యాణలక్ష్మి రూ.1లక్ష ఇస్తే వాళ్లు అదనంగా తులం బంగారం ఇస్తామన్నారు. నిరుద్యోగులకు రూ.4వేల భృతి ఇస్తామన్నారు. వాళ్లు 420 హామీలు ఇచ్చారు. అయినా కూడా వాళ్లకు మాకు 1.8 శాతం ఓట్ల తేడా మాత్రమే వచ్చింది.

మిషన్ భగీరథ వచ్చింది, సాగునీళ్ల బాధ పోయింది, కరెంటు బాధ పోయింది, వాటి కంటే ఇంకా ఎక్కువ ఇస్తామంటున్నారు కదా అని రెండు మూడు శాతం ప్రజలు అటు చేయి చాపారు. దాంతో మా అధికారం పోయింది. అంతకుమించి ఏం జరగలేదు. అందులో బ్రహ్మపథార్థం లేదు. ఎవరి తప్పూ లేదు. మేము అందరం బాగా పనిచేశాం. బ్రహ్మాండంగా పనిచేశాం. కేసీఆర్ తప్పులేదు, ఎమ్మెల్యేలది ఎవరిది కూడా తప్పు లేదు. కాంగ్రెస్ చేసిన అడ్డగోలు హామీల ప్రభావంతోనే జరిగింది. మేము 39 మంది గెలిచాం. అనేకమంది 1000-1200 మెజార్టీతో ఓడిపోయారు.

ఇట్ ఇజ్ నాట్ రౌట్ ఫర్ బీఆర్ఎస్. బీఆర్ఎస్ ఇజ్ వైబ్రంట్ పార్టీ ఇన్ తెలంగాణ. నత్తింగ్ రాంగ్ హాజ్ గాన్ (బీఆర్ఎస్ పూర్తిగా కుప్పకూలలేదు. తెలంగాణలో బీఆర్ఎస్ ఇంకా క్రియాశీలకంగా ఉన్నది. ఏ తప్పూ జరగలేదు). తెలంగాణలో అసెంబ్లీకి మళ్లీ ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తది, అధికారంలోకి వస్తది. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతాడు. నేను ప్రామిస్ చేస్తున్నా.. నేను మళ్లీ ముఖ్యమంత్రి కాగానే మొదటి ఇంటర్వ్యూ మీకే ఇస్తాను.

ఆరు నెలల్లోనే అంత చేంజ్ వచ్చిందా?

మల్కాజిగిరి సీఎం మీటింగ్‌కు 3-4వేలు మంది కూడా రాలేదు, భువనగిరిలో జనం రాలేదు, మహబూబాబాద్, ఆదిలాబాద్‌లో సీఎం సభ అట్టర్‌ఫ్లాప్ అయింది. మెదక్‌లో ఫ్లాప్ అయింది. జనం ఎందుకు వస్తలేరు? భయంకరమైన అనిశ్చితి. రైతు బీమా ఉంటదా ఊడుతదా తెలువదు. నీళ్లు ఇయ్యలే, కరెంటు ఇయ్యలే.. ఫెయిల్ అయ్యారు. కరెంటు ఇవ్వక మోటర్లు కాలబెట్టారు. వేలాది మోటర్లు, వందలాది ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయి. మాయమైన బోరుబండ్లు మళ్లీ వచ్చాయి. బాయిలో పూడికలు తీసే క్రేన్‌లు మళ్లీ వచ్చినయి. ఇదంతా కాంగ్రెస్ అసమర్థ పాలన కాదా?

**ప్రశ్న: ప్రజాపాలన తీసుకవచ్చాం అంటున్నారు. ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు వింటున్నాం, గత ప్రభుత్వం ప్రజా సమస్యలు పట్టించుకోలేదంటున్నారు. రోజు 1000 – 1500 మందిని కలుస్తున్నామని రేవంత్‌రెడ్డి అంటున్నారు.?**

**జావాబు:** మా మంత్రులు ప్రజలను కలవలేదా. మా మంత్రులు ప్రజలో్ల లేరా? ఇదంతా బోగస్. బక్వాస్. వాళ్లు ఆరు గ్యారెంటీలు ఇచ్చారు. అడ్డం పడిపోయారు. ఆరు ప్రధాన గ్యారెంటీలు, 420 హామీలు. ముఖ్యమంత్రి స్వయంగా, వందల సభల్లో.. కేసీఆర్ మొన్న లక్ష రూపాయల రుణ మాఫీ చేశారు కదా, వెంటనే బ్యాంకులకు పరుగెత్తండి, వెళ్లి రెండు లక్షల రుణం తీసుకోకోండి, డిసెంబర్ 9న 10.30 గంటలకు మేము మాఫీఫి చేసేస్తాం అని డేట్ చెప్పేశారు. డిసెంబర్ 9 పోయి ఎన్ని రోజులైంది. ఇంకెన్ని డేట్‌లు మారుస్తరు? భువనగిరికి పోయి యాదగిరి నర్సన్న మీద ఒట్టు, ఆదిలాబాద్‌కు పోయి బాసర సరస్వతి మీద ఒట్టు.. ఎందుకీ ఒట్లు పెట్టాలి? మీరు మొన్నటివరకు ప్రతిపక్షంలో ఉన్నరు కదా.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలుసు కదా, కాగ్ రిపోర్ట్ అసెంబ్లీ టేబుల్ మీద ఉన్నదా కదా, వాటిని చదివారు కదా? బడ్జెట్ స్పీచ్‌లో దంచారు కదా. భట్టి విక్రమార్క ఎంత పచ్చి అబద్దం చెప్తున్నారు.. మేము నిరుద్యోగ భృతి ఇస్తామని అననే లేదని అంటున్నారు.

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఉంది. రుణ మాఫీ వంద రోజుల్లో చేస్తామని అనలేదని అంటున్నారు. ముఖ్యమంత్రి డిసెంబర్ 9న రుణ మాఫీ చెప్పారు.. దానివి వీడియోలు ఉన్నాయి. నీవు చెప్పిన ప్రకారం ప్రజలు టెంప్ట్ అయి రుణం తీసుకున్నారు. హరీశ్‌రావు సవాల్‌కు ముఖ్యమంత్రి నోరు ఎందుకు తెరుస్తలేడు. ముఖ్యమంత్రి నోరు ఎందుకు పడిపోయింది. ఆగస్టు 15 వరకు రుణ మాఫీ చేయకుంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తావా అని హరీశ్‌రావు అడిగారు. ముఖ్యమంత్రి రుణ మాఫీ చేయలేడు. రెండు లక్షల రుణ మాఫీ చేయాలంటే రూ.39 వేల కోట్లు చెల్లించాలి. చెల్లిస్తాడా ఈయన? గవర్నమెంట్‌లో బీరువాలో డబ్బులు ఉండవండి. ఈ ముఖ్యమంత్రి సిల్లీ విషయం మాట్లాడాడు. లంకెబిందెలు ఉన్నాయనుకొని వచ్చాం అన్నాడు. లంకెబిందెల గురించి ఏ ముఖ్యమంత్రి అయినా మాట్లాడుతాడా? లంకెబిందులు సమాజంలో ఎవరు వెతుకుతారు? గవర్నమెంట్‌లో ప్రతిరోజు డబ్బులు వస్తాయి..పోతాయి.గవర్నమెంట్ దగ్గర కట్టలకు కట్టలు డబ్బులు ఉండవు.

రైతుబంధు పేరును రైతు భరోసా అని పెడుతాం, 15 వేలు ఇస్తాం అన్నారు. రైతు భరోసా పోయింది గంగల కలిసింది. మేము ఇచ్చిన రైతుబంధే ఇవ్వలేకపోయారు. వీళ్లు ఇచ్చిన గ్యారెంటీలు భయంకరంగా ఫెయిల్ అయ్యాయి. ప్రజలు వాళ్ల తీర్పును పార్లమెంట్ ఎన్నికల్లో చూపెడతారు.

**ప్రశ్న: బీఆర్ఎస్‌కు అతి పెద్ద జలక్, లిక్కర్ స్కాంలో స్వయంగా మీ కూతురు అరెస్ట్ కావడం. ఆ స్కాంలో ఆమె ప్రమేయం ఎంతవరకు ఉంది? మీకు ఎంతవరకు సమాచారం ఉంది...?**

**జవాబు:** లిక్కర్ స్కాం బోగస్. అది నరేంద్రమోదీ సృష్టి. కుంభకోణం ఎక్కడుంది? అది ఢిల్లీ ప్రభుత్వ మద్యం విధానం. ఈ పాలసీ అన్ని రాష్ట్రాలకు ఉంటుంది. దీనిలో నుంచి నా కూతురు కడిగిన ముత్యం లాగా బయటికి వస్తది. కవితకు లిక్కర్ స్కాంకు ఏ మాత్రం సంబంధంలేదు. కవితను మొదట సీబీఐ వాళ్లు సాక్షిగా విచారించారు. ఇయ్యాల అపరాధి అంటున్నారు. వాట్ఇజ్ దిస్. మూడు సంవత్సరాల నుంచి అదే ప్రశ్న. ఇంకో ప్రశ్న లేదు. ఎక్కడా ఒక్క రూపాయి రికవరీ లేదు. ఢిల్లీ ముఖ్యమంత్రిని తీసుకపోయి జైల్లో పెట్టారు. అది నియంతృత్వానికి పరాకాష్ఠ. ఒక ముఖ్యమంత్రికి బెయిల్ ఇవ్వరా? ముఖ్యమంత్రి పారిపోతాడా..? కవిత కూడా ఎమ్మెల్సీ . ఆమె పారిపోతుందా? ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు, ఎంపీలకు బెయిల్ ఇవ్వకుండా సంవత్సరాల తరబడి జైల్లో పెట్టడం ఏమిటి? ఈ దేశంలో ఏం జరుగుతున్నది? గాల్లో కట్టుకథ అల్లారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను అడ్డం పెట్టుకొని ఆయన చేత ఆర్డర్ ఇప్పించి, స్కాం పరిశోధన చేయాలని చెప్పి, సీబీఐ, ఈడీకి ఇచ్చి, అనవసరంగా అమాయకులను నరేంద్రమోదీ శిక్షిస్తున్నారు.

**ప్రశ్న: ఎందుకిలా చేస్తున్నారు?**

**జవాబు:** నరేంద్రమోదీ 700 మంది ఇతర పార్టీల ప్రజాప్రతినిధులను తీసుకున్నారు. ఎంపీలను, ఎమ్మెల్యేలను తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టారు. కర్ణాటక, మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వాలను కూల్చారు. తెలంగాణలో ప్రభుత్వాన్ని కూల్చడానికి వచ్చారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని చూసి దొరికిపోయారు. వాళ్లను పట్టుకొని జైల్లో ఉంచాం. దీంట్లో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌కుమార్ మూల సూత్రధారి.

బీజేపీ సెంట్రల్ ఆఫీసులో ఉండే ఆయనను అరెస్ట్ చేయమని పోలీసులను పంపించాం. దాన్ని దృష్టిలో పెట్టుకొని కక్షతో నా కూతురు మీద అనవసరంగా కేసు పెట్టారు. అరెస్ట్ చేశారు. ఆడపిల్ల అని చూడకుండా నిర్బంధించి ఎన్నికల ముందు అరెస్ట్ చేశారు. దీని ద్వారా కేసీఆర్‌ను అపఖ్యాతి పాలు చేయవచ్చు అని బీజేపీ అనుకున్నది. దాని ఫలితం అనుభవిస్తారు. తెలంగాణ ప్రజలు చూపిస్తారు.

***ప్రశ్న: లిక్కర్ కేసులో నిందితులుగా ఉన్న వాళ్లే అప్రూవర్‌గా మారి కవిత పేరు చెబుతున్నారు. కవితకు ఇండో స్పిరిట్ కంపెనీలో 33 శాతం వాటా ఉంది, ఢిల్లీ లిక్కర్ పాలసీని ప్రభావితం చేశారని ఆరోపిస్తున్నారు..?***

***జావాబు:*** అది ఆరోపణే కదా. కేసులో అప్రూవర్‌గా మారిన వ్యక్తి బీజేపీకి రూ.50కోట్లు ఎన్నికల బాండ్ ఇవ్వడంతో బెయిల్ ఇచ్చారు. దానికేం సమాధానం చెప్తారు. అసలు అది స్కాం కాదు. అది నరేంద్రమోదీ పొలిటికల్ స్కీం. నరేంద్రమోదీ గవర్నమెంట్ సృష్టించిన కాకమ్మ కథ అది. అమాయకులను అనవసరంగా అరెస్ట్ చేసి వేధిస్తున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ చేతిలో మూడుసార్లు పరాభవానికి గురై అతని మీద గెలిచే శక్తి లేక అతన్ని స్కటిల్ చేయడానికి, అతని క్యారెక్టర్ అసాసినేట్ చేయడానికి, ఇక్కడ మమ్ముల కూడా ఇబ్బంది పెట్టడానికి కేజ్రీవాల్‌ను, కవితను అరెస్ట్ చేశారు. మాకు న్యాయ వ్యవస్థ మీద గౌరవం, నమ్మకం ఉన్నాయి. ఫైట్ చేస్తున్నాం. అరవింద్ కేజ్రీవాల్, కవిత కడిగిన ముత్యంలా బయటికి వస్తారు. నాకు విశ్వాసం ఉంది.

★★★

'దొరపాలన, గడీల పాలన అంతం చేశామంటున్నారు. దీనికి ఏం సమాధానం చెబుతారు' అన్న ప్రశ్నకు కేసీఆర్ సమాధానమిస్తూ 'నేను దొరనా.. మా సామాజికవర్గాన్ని వెలమదొరలు అని పిలుస్తరు. ఐ యామ్ ప్రౌడ్ టూ బీ ఏ వెలమ దొర' ఐ డోంట్ థింక్ ఎనీథింగ్ ఫర్ దట్.

వందల వేల సంవత్సరాల నుంచి అలాగే పిలుస్తరు. దీనికి నన్ను దొర అని ప్రొజెక్ట్‌చేసి అంటరా? జనగామలో ఓ మహిళ బాంచెన్ కాల్మొక్తా ధాన్యం కొనుండ్రి అని పోలీసుల కాళ్లు మొక్కింది.

దీన్ని దొరలపాలన అంటారా.. దర్జాగా కాలు మీదకాలేసుకొని రైతు నడింట్ల రందిలేకుంట ఉన్నది దొరలపాలనా?.' అని ప్రశ్నించారు. '1100 గురుకులాలు పెట్టి లక్షల మంది విద్యార్థులకు ఉన్నత చదువులు చెప్పింది దొరలపాలనా? పేద విద్యార్థులకు 20 లక్షల చొప్పున ఓవర్సీస్ స్కాలర్ షిప్ ఇచ్చింది దొరల పాలనా? వృద్ధులకు 200 పెన్షన్‌ను రూ.2వేలు చేసింది దొరలపాలనా..? అన్నార్థులను ఆదుకున్నది దొరలపాలనా? కేసీఆర్ కిట్టు ఎవరన్నా ఇచ్చింద్రా..? గర్భిణులకు న్యూట్రిషన్‌కిట్లు ఇచ్చి వాళ్లను ఫ్రీగా బస్సులో తీసుళకెళ్లి ప్రసవం చేయించి మందులన్నీ ఇచ్చి ఇంట్లోదించిన ప్రభుత్వాన్ని చూసినమా? బస్తీ దవాఖానలు పెట్టిన ప్రభుత్వాన్ని చూసినమా? ఇన్ని సేవలందిచడం దొరపాలన ఎట్లా అవుతది.? అడుగడుగునా మాది మానవీయ పాలన.

విషప్రచారం చేసి ప్రజలను బురిడీకొట్టించి గెలిచింద్రు. ఆరు నెలల్లో ప్రజలు రియలైజ్ అయ్యింద్రు. ఎవరిది దొరపాలన? ఎవరికి అహంకారం ఎవరికి దురహంకారమని గ్రహించారు. 'ఈ రోజు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేసిన దుర్మార్గాలు, కాంగ్రెస్ మంత్రులు మాట్లాడుతున్న మాటలను ప్రజలు గమనిస్తున్నరు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతా అంటారా? చెప్పుతో కొట్టేవాళ్లే దొరలు. రైతుబంధు పూలల్లో పెట్టి బ్యాంకుల్లో వేసినోళ్లం మేంము. రైతులను ఎంతగా పీడిస్తున్నరు. పండిన వడ్లు కొంటలేరు. కల్లాల్లో పది రోజులైనా కొనేదిక్కులేదు. కోల్‌కత్తా నుంచి గన్నీబ్యాగులు తెప్పించి రోజూ లక్ష నుంచి లక్షన్నర టన్నుల ధాన్యం కొనేవాళ్లం. ఈ రోజు దిక్కులేదు. రైతుబంధు పడిందా.. లేదా? కరెంటు ఇస్తున్నరా.. లేదా? పంట కొనుగోలు చేసిం ద్రా లేదా? అని పర్యవేక్షించిన ముఖ్యమంత్రి దొరనా? 24 గంటల కరెంట్ ఇచ్చిన ముఖ్యమంత్రి దొరనా.. కరెంట్ ఎగబెట్టిన ముఖ్యమంత్రిది ప్రజాపాలనా..? ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో నిర్ణయించాలె..

***ప్రశ్న : కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు ధోరణితో వెళ్తున్నదని చెప్పదలుచుకున్నారా?***

***జావాబు:*** వాళ్ల చర్యల పట్ల నేను జాలిపడుతున్న. వాళ్లు కక్ష సాధించాలనుకున్నా సాధించలేరు. మేము ఎంత నిజాయతీగా ఉన్నామో నాకు తెలుసు. నేను జానారెడ్డిని కాదు.. ఫలా నా కాదు. చర్లపల్లి జైలులో డబుల్ బెడ్రూం ఇల్లు కట్టిస్తా అంటున్నరు. కట్టియ్యమనండి. వీధి రౌడీలు చేసే హెచ్చరికలు ఓ ముఖ్యమం త్రి చేయవచ్చా?

తెలంగాణ సాధకుడిని పట్టుకొని ఇష్టమొచ్చినట్లు మాట్లాడవచ్చా.. ఇది పద్ధతేనా? శాసనసభలో, బజార్లల్లో మాట్లాడవచ్చా? నా టర్మ్‌లో నేను ఇట్లా మాట్లాడిన్నా? న్యాయవ్యవస్థ ఉన్నది. ప్రజలే బుద్ధిచెప్తరు.

**ప్రశ్న: భాషలో నాకు కేసీఆరే గురువు అన్న రేవంత్ వ్యాఖ్యలపై ఏం చెబుతారు?**

**జవాబు:** రాజకీయ నాయకులు ఉద్వేగాలను, విషయ తీవ్రతలను ప్రజల్లోకి పంపించేందుకు వ్యంగ్యాన్ని వాడుతరు. ఇది సహజం. నాపై సమైక్యవాదులు చేసిన దాడి, ఆరోపణలు అంతా ఇంతా కాదు. వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టిన. చేతకాని కాంగ్రెస్ వాజమ్మలు, చవటలు దద్దమ్మలు అని వ్యంగ్యాన్ని మాట్లాడిన. మొరటు భాష నేనెప్పుడు మాట్లాడలేదు. ఈ ముఖ్యమంత్రి వాడుతున్న భాషను ఎప్పుడూ నేను వాడలే.

**ప్రశ్న : ప్రజలు కష్టాల్లో ఉన్నారు. అసెంబ్లీకి మీరు ఎందుకు వెళ్లడంలేదు.?**

**జవాబు:** పార్టీ ఓటమి తర్వాత ఎమ్మెల్యేలను పిలిచి కారణమేదైనా మనం ఓటమి చెందినమని చెప్పిన. కొత్త ప్రభుత్వానికి నాలుగైదు మాసాలు సమయమిద్దాం, వాళ్లు కుదురుకోవడానికి సమయంపడుతుంది, ఇప్పుడే విమర్శలు చేయవద్దని చెప్పిన. కానీ మావాళ్లకంటే ముందే కాంగ్రెసోళ్లే మొదలుపెట్టిండ్రు. వాళ్లు శ్వేతపత్రం విడుదల చేస్తే, మావోళ్లు స్వేదపత్రం విడుదల చేసిండ్రు. వాళ్లు దురుసు, అడ్డగోలు ఆరోపణలు చేస్తే మావాళ్లు ప్రతిస్పందించిండ్రు. సీఎం మంత్రులు మాట్లాడిన వాటి మీదే మాట్లాడిన్రు. మా కార్యకర్త మీద దాడులు చేస్తుంటే మేం మాట్లాడాల్సి వస్తోం ది. ఆ తర్వాత వాళ్ల వైఫల్యాలు బయటపడ్డాయి. ఆ సమయంలో అసెంబ్లీకెళ్లి మాట్లాడాలనుకున్నం. కానీ సమయమిద్దామన్న ఓర్పుతో ఆగినం. ఇక అసెంబ్లీలో చీల్చిచెండాడుతం. బ్రహ్మాండంగా వాళ్ల నిజస్వరూపం ప్రజల ముందు పెడుతం.

**ప్రశ్న : సభానాయకుడిగా పదేండ్లు ఉండి, ప్రతిపక్షనేతగా మాట్లాడగలుగుతారా?**

**కేసీఆర్:** అద్భుతంగా మాట్లాడుతం. ఎందుకు మాట్లాడం?. ఎందుకు అసెంబ్లీకి పోం?. వీ ఆర్ ది వాయిస్ ఆఫ్ ది పీపుల్.

**ప్రశ్న : పార్టీలో ఉద్యమకారులకు అవకాశాలిస్తారా, అవకాశవాదులకిస్తారా?**

**జావాబు:** సమ్మిళితంగా అందరికీ అవకాశాలిస్తం. ఉద్యమకారులు ఒక్కరే ఉండరు. అప్పుడో మాట ఇప్పుడో మాట అవసరాన్ని బట్టి మాటలు  చెప్పం. ఉద్యమకారులకు మంచి స్థానాలు కల్పిస్తం. ఇతరులు ముఖ్యమైనోళ్లకు చోటు కల్పిస్తం.

**ప్రశ్న : అధికారంలో ఉన్నప్పుడు కోటరీ ప్రభావం చూపిందా? ఆ కోటరీని బద్ధలు కొడతారా..?**

**జావాబు:** కోటరీ అబద్ధం. నాట్ ఎట్ అల్. నేను అందరితో ఉంటా.. అందర్నీ కలుస్తా. తొలిరోజుల్లో ఆ తర్వాత రోజుల్లో నేను చాలా మందిని కలువలేదు. కారణమేమిటంటే, ఎవరినిపడితే వాళ్లను పిలిచి టీలు, కాఫీలిచ్చి గప్పాలు కొట్టి గంటలు గంటలు కూర్చోవడం నాకు ఇష్టం లేదు. దీనికి స్ట్రాంగ్ రీజన్ ఉంది. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణకర్తగా గురుకులాలను స్థాపించడం ఎట్లా? ప్రాజెక్టులు కట్టాలంటేఎట్లా? కరెంట్ ఇవ్వాలంటే ఎట్లా ? సం క్షేమం చేయాలంటే ఎట్లా? వీటి మీద మెదడు ఖర్చుపెట్టినం. గొర్రెల పంపిణీ పథకం పెట్టి నం. అధికారులు చాలా కన్ఫ్యూజ్ చేసిం డ్రు. కేబినెట్ నిర్ణయం తర్వాత మంత్రి సంతకం చేసి గైడ్‌లైన్స్ ఇస్తరు. అవి కలెక్టర్లు సహా ఎవరికీ అర్థంకావు. క్లారిఫికేషన్లు రాయ డం, గవర్నమెంట్ బద్నాం కావడం జరిగేది. మా సమయంలో కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేసింద్రు. కేబినెట్, కలెక్టర్లను పలిచి గైడ్ లైన్స్ రాసినం.

**ప్రశ్న : కేసీఆర్ ప్రజలను కలవరు అని ఎందుకు ప్రచారమైంది?**

**కేసీఆర్:** కొన్ని లక్షల మందిని కలిసిన. ఎంతోమంది ప్రత్యక్షంగా కలిశారు. ఎన్నో కార్యక్రమాలు చేసినం. బ్రహ్మాండంగ కార్యక్రమాలు చేసినం. బాకా.. కాకా మీడియా పథకం ప్రకారం ప్రచారం చేశారు.

**ప్రశ్న: అధికారంలో ఉన్నప్పుడు ఈ ఆరోపణలను మీరు ఎందుకు పటాపంచలు చేయలేదు. ఎందుకు ఖండించలేదు.**

**కేసీఆర్:** అలాగే ప్రచారం చేశారు. కానీ సెకండ్ టర్మ్ మేం గెలిచినం. మేం ప్రజలను నమ్మినం. మనం బాగున్నం.. రోజూ వాళ్లతో తకరాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. వాళ్ల కథ ప్రజలే తేలుస్తరని అనుకున్నం. కానీ అ డ్డగోలు హామీల వల్ల ప్రజలు మోసపోయారు..

**ప్రశ్న : ప్రగతిభవన్ ముందు గేట్లు పగులగొట్టినం.. గడీలు బద్దలుగొట్టినం అంటున్నారు.. దీనిపై మీ స్పందన?**

**కేసీఆర్:** నిజంగా ప్రజాపాలన ప్రజల పాలనే అయితే మరీ అసెంబ్లీ ముందు గ్రిల్స్ ఎందుకున్నయ్. వాటిని కూడా పీకేయండి. అసలు ప్రగతిభవన్ ముందు గ్రిల్స్ నేను వేయలేదు. కిరణ్‌కుమార్‌రెడ్డి ఉన్నప్పుడే వేశారు. ప్రొటెక్షన్ కంచెలు వేసేది పోలీసులు. ఎంత చిల్లర.. చీప్ టాక్‌టిక్స్. అదే ప్రగతిభవన్‌లో బంగారు బాత్రూమ్‌లున్నయి.. తోకమట్టున్నదని మాట్లాడారు కదా. అది అంతా కలిపితే నాలుగు బెడ్‌రూంల ఇల్లు. మీటింగ్స్ కోసం హాల్స్ ఉంటయ్. అధికారులకు ఆఫీస్ రూములుంటయ్.

**ప్రశ్న: హామీల వల్ల ప్రజలు మోసపోయి కాంగ్రెస్‌కు ఓట్లు వేశారా..?**

**జవాబు:** కచ్చితంగా అదే జరిగింది. ఎన్నికల తర్వాత ఓడిపోయిన వాళ్లు, గెలిచిన వాళ్లు, మా పార్టీ నాయకులు నాకు ఒక విషయం చెప్పారు. 'సార్ ప్రజలకు మీ మీద ఏకాణా కో పం లేదు. కేసీఆర్ మీద జీరో నెగెటివ్. కొంతమంది అభ్యర్థుల పొరపాట్ల వల్ల ఓడిపోయాం. ఇంకా కొన్ని వేరే కారణాల వల్ల ఓడిపోయామే తప్ప.. కారణాల వల్ల ఓడిపోయామే తప్ప.. 100 శాతం మీపై నెగెటివ్ లేదు. ప్రజలు అయ్యో కేసీఆర్ ఓడిపోతడని అనుకోలేదు' అని అంటున్నారని చెప్పారు.

**ప్రశ్న: గత ఎన్నికల్లో గ్రామీణులు బీఆర్ఎస్‌కు ఓటేయలేదు. దీన్ని గుర్తించారా?**

**జవాబు:** కఅందుకే నేను చెప్తున్నా. హైదరాబాద్ మాతోనే ఉంది. ఇక్కడ ఆలోచించగలిగిన వాళ్లు ఉన్నారు. అర్థం చేసుకున్నారు. కానీ గ్రామీణ ప్రజలు అమాయకులు కాబట్టి.. కాంగ్రెసోళ్ల అడ్డగోలు హామీలను చూసి ట్రాప్‌లో పడిపోయారు. ఇప్పుడు అదే గ్రామీణ ప్రజలు, గ్రామీణ ప్రాంతం తల్లడిల్లుతున్నది.

**ప్రశ్న: మళ్లీ ఆ గ్రామీణ ప్రజలను మీ ట్రాక్‌లోకి తెచ్చుకోవడానికి ఏం చేస్తారు?**

**జవాబు:** ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ వైపు వస్తారు. పార్లమెంట్ ఎన్నికలే ఇందుకు 100 శాతం పునాది వేస్తాయి.

**ప్రశ్న: ఇప్పుడు ఈ వేదిక ద్వారా కొన్ని అంశాలు వివరించారు. రేపు ప్రజలకు ఇంకా వివరించదలుచుకున్నారా..?**

**జవాబు:** కచ్చితంగా.. బస్సు యాత్రలో నేను చేసే పనే అది. బస్సు యాత్రలో వాస్తవాలను కుండబద్దలు కొడతాం.

**ప్రశ్న: బీజేపీ రాముడి నినాదం తీసుకొని వస్తున్నది. ఆ నినాదం తెలంగాణలో మిమ్మల్ని ఆపే అవకాశం లేదా?**

**జవాబు:** ఇక్కడ బీజేపీకి గ్రౌండ్ దొరకలేదు. ప్రజాభిమానం దొరికి ఉంటే.. అభ్యర్థుల కోసం బీఆర్ ఎస్ వాళ్ల చుట్టూ ఎందుకు తిరుగుతున్నది? బీబీ పాటిల్‌ను ఈ రోజు పార్టీలో చేర్చుకొని రేపు టికెట్ ఇచ్చారు. ఇలా ఎంతోమందికి టికెట్లు ఇచ్చింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 107 సీట్లలో డిపాజిట్ పోయింది. మొన్నటి ఎన్నికల్లోనూ 64 సీట్లలో డిపాజిట్ పోయింది. అందుకే బీజేపీకి 'వన్ సీట్ ఆర్ నో సీట్ ఇన్ తెలంగాణ'. ఆ ఒక్క సీటు కూడా ఎక్కడ అని చెప్పలేం. మా సర్వే రిపోర్టుల్లో అనేకచోట్ల కాంగ్రెస్ థర్డ్ ప్లేస్ లో, మరికొన్ని చోట్ల బీజేపీ థర్డ్‌ప్లేస్‌లో ఉంది.

**ప్రశ్న: కాంగ్రెస్, బీజేపీ వాళ్లు బీఆర్ఎస్‌కు ఒక సీటు వస్తుందని అంటున్నారు.?**

**జవాబు:** ఫలితాలొస్తాయి కదా.. చూద్దాం.

**ప్రశ్న: బీఆర్ఎస్ పార్టీ పెట్టిన తర్వాత 24 ఏండ్లలో చాలా ఆటుపోట్లు చూశారు. కానీ గత ఆటుపోట్లు వేరు.. ఈ ఆటుపోట్లు వేరు. కేసీఆర్ మళ్లీ బ్యాక్ రాగలుగుతారా అనే వాళ్లకు సమాధానం?**

**జవాబు:** అలా అనుకునేవాళ్ల మూర్ఖులు. కేసీఆర్ బ్రహ్మాండంగా ప్రజ్వలంగా ఉజ్వలంగా వస్తడు.

**ప్రశ్న: అప్పుడు తెలంగాణ నినాదం ఉంది. ఇప్పుడు లేదు కదా. ఇప్పుడు ఏం చెప్పి వస్తారు అని అడుగుతున్నారు..?**

**జవాబు:** అభివృద్ధి నినాదంతో సెకండ్ టర్మ్‌లో 88 సీట్లతో వచ్చినం. నెక్స్ట్ టైం మేం 98 సీట్లతో వస్తాం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అంత ఆగ్రహం ఉంది. సోషల్ మీడియా వాళ్లు ప్రజలను అడిగితే.. 'ఇప్పుడు ఎలక్షన్స్ పెట్టండి.. మా సంగతి చూపి స్తాం.. కేసీఆర్‌ను మళ్లీ తీసుకొస్తాం' అని అంటున్నారు.

**ప్రశ్న: బీజేపీ రాముడి నినాదం తీసుకొని వస్తున్నది. ఆ నినాదం తెలంగాణలో మిమ్మల్ని ఆపే అవకాశం లేదా?**

**జవాబు:** ప్రశ్న: కేటీఆర్ ఇంటర్వ్యూకి వచ్చిన ప్రతిసారి అడుగుతా.. సీఎం ఎప్పుడు అవుతారని. ఇప్పుడు మిమ్మల్నే అడుతున్నా.. బీఆర్ఎస్‌లో మీ వారసుడెవరు?

**ప్రశ్న: కాంగ్రెస్, బీజేపీ వాళ్లు బీఆర్ఎస్‌కు ఒక సీటు వస్తుందని అంటున్నారు?**

**జవాబు:** వారసుడిని నిర్ణయించే అధికారం ఎవరికీ ఉండదు. సమయం సందర్భాన్ని బట్టి నాయకులు తయారవుతారే తప్ప.. తయారు చేస్తే నాయకులు కారు.

**ప్రశ్న: పార్టీలో మీరు ఇంతమంది నాయకుల్ని తయారు చేశారు. మీ కుటుంబంలో నాయకులను తయారు చేశారా లేదా..?**

**జవాబు:** ఉద్దేశపూర్వకంగా ఎవర్నీ నాయకులను తయారు చేయలేదు. ప్రాసెస్‌లో వ చ్చారు. సపోజ్ కేటీఆర్, హరీశ్ ఉన్నారు.. వాళ్లకు ఒకసారి నేను సీటు ఇచ్చిన. ఆ తర్వాత వాళ్లకు ప్రతిభ ఉంటే.. ప్రజల్లో కలిసిపోతే.. హరీశ్ ఆరేడుసార్లు గెలిచాడు. రాము కూడా ఐదుసార్లు ఎమ్మెల్యే అయిండు. అవకాశం వస్తే దాన్ని సద్వినియోగం చేసుకొని నిలబెట్టుకున్నవాళ్లు ఎదుగుతారు.

**ప్రశ్న: టికెట్ ఇచ్చిన కడియంశ్రీహరి ఎందుకు బయటకు వెళ్లారు? మీరు డబ్బులు ఇచ్చారా? లేదా?**

**జవాబు:** కడియం శ్రీహరికి డబ్బులు ఇచ్చారా? లేదా? అనేది ఏ రాజకీయ పార్టీ చెప్పదు. ఇది పొలికటికల్ వ్యవహారం. ఇది రెగ్యులర్ ప్రాసెస్.

శ్రీహరి అనే వ్యక్తి ఓడిపోయి ఇంటికాడ ఉంటే.. నేనే పిలిచి ఆయనను ఎంపీగా గెలిపించిన. ఆయనతో ఇక్క డ అవసరం ఏర్పడిందని, ఆయన సీనియర్ అని, రాజీనామా చేయించి, మళ్లీ బై ఎలక్షన్లలో గెలిపించి, ఎమ్మెల్సీని చేసిన. ఇక్కడ ఉప ముఖ్యమంత్రిని చేశాను. ఒక రాజకీయ పార్టీ అంతకంటే ఎక్కువ ఏ పదవి ఇస్తదండి.

ఆయ ఖర్మ బాగా లేక వెళ్లిపోయిండు. రాజకీయంగా తనను తానే భూ స్థాపితం చేసుకున్నడు. వరంగల్‌లో తాను చచ్చి, ఇప్పుడు బీఆర్ఎస్‌ను బతికిచ్చిండు. మాకు లాభం జరిగింది. మీరు చూస్తరు వరంగల్ రిజల్ట్. నీ బిడ్డకు టికెట్ ఎట్లా వచ్చిందదండి? ఆ అమ్మాయికి ఎం దుకు ఇచ్చిన? కడియం కూతురు అనే కదా? అప్పుడు నీకు స్వేచ్ఛ కనపడలే. పొద్దుతిరుగుడు పువ్వు లాగా పార్టీని విడిచి పెట్టి అధికారి పార్టీ వైపు వెళ్లారు.

***ప్రశ్న: కడియంతోపాటు చాలామంది కాంగ్రెస్‌లో చేరడాన్ని ఎట్లా చూస్తరు?***

***జవాబు:*** బీఆర్ఎస్ నుంచి వెళ్లనవారు ఎంత మందండి. పిడికెడు మంది. బీఆర్ఎస్ ఒక మహాసముద్రం. వందల మంది ఎమ్మెల్యేలను, పదుల సంఖ్యలో ఎమ్మెల్సీలను, పదుల సంఖ్యలో ఎంపీలను, దజన్ల కొద్ది జడ్పీ చైర్మన్లను, డీసీసీబీ చైర్మన్లను, వేల సంఖ్యలో సర్పంచ్‌లను, జడ్పీటీసీలను, ఎంపీటీసీలను, సింగిల్ విండో చైర్మన్లను సృష్టించిన ఒక మహాసముద్రం బీఆర్ఎస్.

***ప్రశ్న: కాంగ్రెస్ నాయకుడొకరు 20 మందిని తీసుకొస్తానని చెప్పాడని అన్నారు కదా.. ఆ నేత ఎవరు?***

***జవాబు:*** ఎస్.. ఎందుకు చెప్తాను.. చెప్పను కదా? ఒక అనిశ్చితి ఉందండి. అందరి మాట విని, ఇప్పుడు ఈ ముఖ్యమంత్రి బీజేపీలోకి పోతడు. ఏకనాథ్ షిండే అవుతడు. ఎల్లయ్య అయితడు, మల్లయ్య అయితడు అని చెప్తున్నరు. అసలు ఈ పార్టీ ఉంటదా? బీజేపీఎల్పీ లీడర్ మహేశ్వర్‌రెడ్డి రెండు లేదా మూ డు రోజులకోసారి వచ్చి స్టేట్‌మెంట్ ఇస్తరు. మూడు నెలల్లో ఈ ప్రభుత్వం పోతది, డబుల్ ఇంజిన్ సర్కారు వస్తది అని లక్ష్మణ్ స్టేట్‌మెంట్ ఇస్తరు.

ఈ ముఖ్యమంత్రే మారుతడు అని వాళ్లు.. వీళ్లు మాట్లాడుతుంటే.. ఒక్కరోజు కూ డా సీఎం ఖండించలే. ప్రధాని మోదీ ఏదో కార్యక్రమానికి హైదరాబాద్ వస్తే, 'ఆప్ బడే భాయ్ హై, మై చోటే భాయ్ హై' అని మాట్లాడిండు.

అదేదో టీవీ ఇంటర్వ్యూ కోసం ఢిల్లీకి పోయి, అక్కడ యువకులు మోదీకి ఓటేస్తామంటే.. మోదీకే ఓటు వేయాలని చెప్పిండు.. అలా ఎలా చెప్తారండి? దాంతో కాం గ్రెస్ పార్టీలో కూడా చాలా అనుమానా లు కలుగుతున్నాయి. ఏం జరుగబోతున్నదనే అనిశ్చితి ఉన్నది. ఈ క్రమంలోనే కాంగ్రెస్‌లో ఉన్న కొందరు మీరు, మేము కలిసి గవర్నమెంట్ ఫామ్ చేద్దాం, ఇక్కడంతా గోలగోలగా ఉన్నది అ ని మాట్లాడుతున్నరు. తాము 25, 26 మందిమి రెడీగా ఉన్నామని మా వాళ్లతో చెప్తున్నరు. మన రెండు పార్టీలు కలిపి గవర్నమెంట్ ఫామ్ చేద్దాం.. మీరు మేము కలిసి.. అని.. చెప్తున్నరు. ఆ వార్త నాకు వచ్చింది. కానీ, నేను చర్చించలేదు. ఫలాన వాళ్లు వస్తామంటున్నరంటే మాట్లాడుదామని చెప్పిన.

★★★